నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 10, మే 2023 16 పేజీలు




2లో...

# అధికారులను నిర్బంధించిన రైతులు

శాలిగౌరారం 09 ప్రభాతవార్త
ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను రూంలో వేసి తాళం వేసి నిర్భంధించిన ఘటన మంగళవారం

# ఇంటర్‌లో.. 59 శాతం ఉత్తీర్ణత


2 లో..

**నడిగూడెం, మే 9 ప్రభాతవార్త**
**ఇంటర్మీడియట్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా 59 శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది. జిల్లాలో జనరల్ కోర్సుల్లో 6345 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3764 మంది ఉత్తీర్ణులైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య**

**రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచిన సూర్యాపేట జిల్లా**

**991 మార్కులతో రాష్ట్ర టాపర్‌గా నిలిచిన సిఎస్‌వి వైష్ణవిదేవి**

2939 మంది బాలురు పరీక్షలు రాయగా 1466 మంది ఉత్తీర్ణులై 49 శాతం ఫలితం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. 3406 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 2298 మంది ఉత్తీర్ణులై 67 శాతం ఫలితాలు సాధించారు. మొత్తంగా 59 శాతం వచ్చినట్లు పేర్కొన్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో 1319 మంది పరీక్షలకు హాజరు కాగా 717 మంది ఉత్తీర్ణులై 54 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల ఫలితాల్లో సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచింది. 849 మంది బాలురు పరీక్షలు రాయగా 370 మంది ఉత్తీర్ణులై 43 శాతం ఫలితాలు సాధించారన్నారు. 470 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 347 మంది ఉత్తీర్ణులై 73 శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సులకు జిల్లా వ్యాప్తంగా 6518 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3333 మంది ఉత్తీర్ణులై 51 శాతం ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సరం జనరల్‌లో కూడా


2లో...

## శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి
# కట్టుదిట్టమైన చర్యలు
## కమిషనర్ డీఎస్ చౌహాన్ ఐపీఎస్



భువనగిరి,ప్రభాతవార్త :
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీ స్థాయి అధికారులతో కమిషనర్ డీఎస్ చౌహాన్ ఐపీఎస్ నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ ఆఫీసులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ .. రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, ప్రజలు ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో, నేర పరిశోధనలో, సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతఃరాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని ఈ ఒసదర్భంగా కమిషనర్ గుర్తుచేశారు. నేర దర్యాప్తులో సివిల్, ట్రాఫిక్ వంటి అన్ని విబాగాలు, సాంకేతిక విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


8లో...

# రెండో ట్రయల్ సక్సెస్
## ప్రారంభించిన ఎమ్మెల్యే లింగయ్య

నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త
లక్ష ఎకరాలకు సాగు నీరు, ఎన్నో గ్రామాలకు తాగు నీరం దించడమే లక్ష్యంగా రూపు దిద్దుకుంటున్న బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులలో భాగంగా మంగళవారం రెండవ మోటర్ ట్రయల్ విజయవంతం అయింది. నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మోటర్ ట్రయల్‌ను ప్రారంభించి విజయవంతం అయిన సందర్భంగా


8లో...

# వేటు వేస్తామన్నా కొనసాగిన సమ్మె
## విధుల్లో చేరని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు
## జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమ్మె

నడిగూడెం, మే 9 ప్రభాతవార్త
నిరవధిక సమ్మె విరమించి విధుల్లో చేరాలని ప్రభుత్వం నోటీస్ జారీ చేసినప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు


8లో...

# బిఆర్ఎస్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం
## నాగార్జునసాగర్ ఎంఎల్ఎ భగత్

మాడ్గులపల్లి, మే 9 ప్రభాతవార్త
భారతీయ రాష్ట్ర సమితి పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమైందని నాగార్జునసాగర్ ఎంఎల్ఎ నోముల భగత్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం

# ఇంటర్‌లో 59 శాతం ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల్లో 1715 మంది పరీక్షలు రాయగా 743 మంది ఉత్తీర్ణులై 43 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. వృత్తి విద్యా కోర్సుల ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 17వ స్థానంలో నిలిచిందని డిఐఈవో జానపాటి కృష్ణయ్య తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరం జనరల్‌లో 56 శాతం ఫలితాలు రాగా ఈ విద్యా సంవత్సరం 3 శాతం పెరిగింది. ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల్లో గత సంవత్సరంలో 49 శాతం ఫలితాలు సాధించగా ఈ ఏడాది 5 శాతం ఫలితాలు పెరిగాయి. గత సంవత్సరంలో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఫలితాలు పెరిగినట్లు డీఐఈవో తెలిపారు. ప్రిన్సిపాల్స్, లెక్చరర్ల కృషి ఫలితంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించామని, ఇక ముందు కూడా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామన్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారన్నారు. ఫెయిలైన విద్యార్థులు ఇప్పటి నుండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

**రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచిన సిఎస్‌వి వైష్ణవిదేవి:**

ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి పూర్తి చేసిన సిఎస్‌వి వైష్ణవిదేవి 1000 మార్కులకు 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచినట్లు డీఐఈవో జానపాటి కృష్ణయ్య తెలిపారు. ర్యాంకు ప్రకటించాల్సి ఉందన్నారు. వైష్ణవిదేవి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించింది. రూ. 50 వేలు నగదు బహుమతిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకుంది. ద్వితీయ సంవత్సరంలో కూడా మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ కళాశాలలో చదివే బాలిక టాపర్‌గా నిలవడంతో కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్ హర్షం వ్యక్తం చేశారు. డీఐఈవో కృష్ణయ్యతో పాటు ఇంచార్జి ప్రిన్సిపాల్ విడిఎస్ ప్రసాద్, లెక్చరర్లు విద్యార్థినిని అభినందించారు. మరింత రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదిగి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైష్ణవిదేవిని అభినందించారు.

# రాచకొండ కమిషనరేట్‌లో రివార్డుల మేళ

**-16 మంది అధికారులకు, ఇద్దరు పౌరులకు రివార్డులు**

**-నేరస్తులను గుర్తించడంలో టెక్నాలజీని ఉపయోగించాలి**

**-రాచకొండ కమిషనర్ డీఎస్ చవాన్**






**భువనగిరి, ప్రభాతవార్త :**

మంచి పని చేసిన పోలీసు అధికారులు, పౌరులను నేరేడ్మెట్ సీపీ ఆఫీసులో మంగళవారం 146 మంది అధికారులకు డీఎస్ చౌహాన్ రివార్డులు అందించి ఘనంగా సన్మానించారు. అందులో పౌరులు -01, సైబర్ క్రైం -10, ఐటీ సెల్ -05, ఎస్ఓటీ ఎల్బీ నగర్ అండ్ మహేశ్వరం -06, సూటి మల్కాజిగిరి -20, ఎల్బీ నగర్ ఎల్ అండ్ వో -19, మహేశ్వరం ఎల్ అండ్ వో -13, భువనగిరి యాదాద్రి ఎల్ అండ్ వో -12, ఎల్.బీ నగర్ ట్రాఫిక్ -02, కమ్యూనికేషన్స్ 02, పీసీఆర్ 02, సీఏఆర్ -02, సీఎస్‌డబ్ల్యూ -02, ఎస్‌బీ 02, సీఐ సెల్ 01, సీసీఆర్బీ 02, పీడీ సెల్ -03, ఏహెచ్‌టీయూ -02, సీపీయు -02, సీసీఎస్ 29 ఉన్నారు. విధులను నిర్వర్తిస్తున్నప్పుడు వారి అద్భుతమైన పని కోసం జనవరి 2023 నుండి ఏప్రిల్ 2023 వరకు రాచకొండలో పేరుమోసిన నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులను అంటే చైన్ స్నాచర్లు, ఆస్తి నేరస్తులు, డ్రగ్ నేరస్తులు, సైబర్ నేరాలు చేసిన వారు, వైట్ కాలర్ నేరస్తులను అరెస్టు చేసి వారికి జ్యుడిషియల్ కస్టడీ, పీడీ చట్టం విధించారు. ఈ చట్టంలో పబ్లిక్ ఆర్డర్, కమ్యూనిటీలలో శాంతిని నిర్వహించడానికి అని అన్నారు. అవార్డుల కార్యక్రమంలో సీపీ డీఎస్ చురుకైన నేరాల నివారణ, నేరాల గుర్తింపు, పబ్లిక్ ఆర్డర్, శాంతి నిర్వహణ వంటి అంశాలలో సాంకేతికత, ప్రక్రియ కార్యక్రమాలు, కమ్యూనిటీ భాగస్వామ్యాల ద్వారా సమర్థవంతమైన స్థిరమైన వ్యవస్థలను సంస్థాగతీకరించడం ద్వారా సేవా డెలివరీ ప్రమాణాలను మెరుగుపరచడంలో చౌహాన్ ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర ప్రతిస్పందన, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మొదలైనవని, ఈ ప్రయత్నాలు వినూత్నమైనవని, సురక్షితమైన కమ్యూనిటీల యొక్క కావాల్సిన లక్ష్యాన్ని సాధించడంలో విజయవంతమైనవిగా విస్తృతంగా గుర్తించబడ్డాయని అన్నారు. మంచి పనిని కొనసాగించాలని అధికారులను ప్రోత్సహించారు.

# బిఆర్ఎస్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి..)



మాడ్గులపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎంఎల్ నోముల భగత్ కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలవడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాసీం, స్థానిక ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చింతరెడ్డి యాదగిరిరెడ్డి, కాటేపల్లి వెంకన్న, ఆవుల వెంకన్న, ఆర్ఐ అక్తర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని, వారి సంక్షేమం కోసం మైనారిటీ జాతీయ కమిషన్ నిరంతరం పాటుపడుతోందని, మైనార్టీ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాదిసాహెబ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి 15 సూత్రాల అమలు అనే అంశంపై సంబంధిత శాఖ అధికారులు, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన జాతీయ మైనార్టీ కమీషన్ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర శాసన సభల చేసిన చట్టాల అమలు తీరును, సమస్యలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కమీషన్‌కు సివిల్ కోర్టు అధికారులున్నాయని, మైనార్టీ ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులను విస్మయించే వారిపై కమీషన్ చట్టపరంగా చర్యలు తీసుకుంటోందన్నారు. పేద ప్రజలు, మైనార్టీల కోసం అమలు చేస్తున్న ఐసీడీఎస్, సర్వశిక్ష అభియాన్, మదర్సాల ఆధునీకరణ, ఆర్థిక ఉపాధి రంగాల్లో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చడం తదితర అంశాలపై ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలన్నారు. మైనార్టీ, ఉర్దు మీడియం పాఠశాలల్లో సరిపడా టాయిలెట్లు ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల్లోను మైనార్టీ ఉద్యోగులు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అబ్దుల్ బారి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీఈవో అబ్దుల్‌హై, అడీషనల్ కమిషనర్ అనిసూర్ రషీద్, మైనార్టీ నాయకులు మసూద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

తమ తమ పోలీసు స్టేషన్, విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిలో బాగా పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న వారికి రివార్డులు ఇవ్వబడతాయని అన్నారు. వారి వివరాలపై అధికారులకు పంపిస్తూ ఉండాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో మంజూరు చేసిన నూతన పోలీసు స్టేషన్‌లు త్వరలోనే ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డీసీపీ మల్కాజ్‌గిరి జానకి, డీసీపీ రాజేష్‌చంద్ర, డీసీపీ సాయిశ్రీ, ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, ఎస్ఓటి డీసీపీ మురళీధర్, డీసీపీ క్రైమ్ మధుకర్‌స్వామి, డీసీపీ రోడ్ సేఫ్టీ శ్రీబాల, డీసీపీ అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీ షమీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అధికారులను నిర్బంధించిన రైతులు

(మొదటి పేజీ తరువాయి..)

చోటు చేసుకుంది. రైతులు చెప్పిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి కేంద్రాన్నిపరిశీలించేందుకు మంగళవారం రోజు మండల స్పెషల్ అధికారి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డితో పాటు శాలిగౌరారం మండల అగ్రికల్చర్ అధికారి సౌమ్యశృతి, ఏపిఎం జానకి, సిసి బాలు వచ్చారు. గ్రహించిన రైతులు అధికారులను గదిలో నిర్బంధించి తాళం వేశారు అనంతరం గది ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదంటూ అధికారులపై విరుచుకుపడ్డారు. వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లారీల కొరత తీవ్రంగా ఉందని రైతులే ట్రాక్టర్లు మాట్లాడుకోని ధాన్యాన్ని ఎగుమతి చేసుకోవచ్చని అన్నారు. ఈ విషయాన్ని తమ పై అధికారులకు తెలియపరుస్తామని ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చి రైతులకు నచ్చజెప్పారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. అనంతరం గది తాళం తీసి అధికారులను బయటికి పంపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందాల సమరంరెడ్డి, శంకర్, శ్రావన్, రైతులు పాల్గొన్నారు.

# రెండో ట్రయల్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

ఆనందం వ్యక్తం చేశారు.ఇంత మంది రైతులు, ప్రజలకు ఉపయోగకరమైన ప్రాజెక్టును పూర్తి కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందిర తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ప్రాజెక్టు నుండి వెలువడిన నీటితో తడిసి స్థానిక నాయకులు కార్యకర్తలతో ఆయన ఆనందాన్ని పంచుకున్నారు.త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రాజెక్టును ప్రారంభించుకుందామని ఆయన తెలిపారు.

# వేటు వేస్తామన్నా కొనసాగిన సమ్మె

(మొదటి పేజీ తరువాయి..)

సమ్మె కొనసాగించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు సమ్మె విరమించి విధుల్లో చేరాలని లేని పక్షంలో తొలగిస్తామని పంచాయితీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా సోమవారం నోటీస్ జారీ చేశారు. అయినప్పటికీ నోటీస్ పక్కన పెట్టి మంగళవారం జిల్లా కేంద్రంలో సమ్మె చేపట్టారు. అన్ని మండలాల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు జిల్లా కేంద్రానికి చేరుకుని కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. పలు రాజకీయ పక్షాల నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు కార్యదర్శుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉండగా ఉద్యోగంలో చేరే ముందు చేసుకున్న ఒప్పందం, నిబంధనలను ఉల్లంఘించి సమ్మె చేయడం సరైంది కాదని ప్రభుత్వం జారీ చేసిన నోటీస్‌లో పేర్కొన్నారు. సర్కారు హెచ్చరికలను లెక్కచేయకుండా విధుల్లో చేరకుండా సూర్యాపేట జిల్లాలో కార్యదర్శులు సమ్మె కొనసాగించారు. గంటకొకసారి పలువురు అధికారులు కార్యదర్శులకు ఫోన్ చేసి విధుల్లో చేరాలని కోరినప్పటికీ వారు పట్టించుకోలేదు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి అయినందున సర్వీస్ క్రమబద్దీకరించాలని లేని పక్షంలో సమ్మెను కొనసాగిస్తామని కార్యదర్శులు అంటున్నారు. వారు చేపట్టిన సమ్మె మంగళవారం 12వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్వీస్ క్రమబద్దీకరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీనే అమలు చేయకుండా విధుల్లో చేరాలని లేని పక్షంలో తొలగిస్తామని హెచ్చరించడం సరైంది కాదంటున్నారు. కార్యదర్శులు సంఘాలను ఏర్పాటు చేసుకుని సమ్మెకు దిగడం నిబంధనలకు విరుద్దమని సదరు నోటీసుల్లో పేర్కొనడం పట్ల కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ క్రమబద్దీకరణ జరిగేంత వరకు ఆందోళన కొనసాగుతుందని విధుల్లో చేరే ప్రసక్తే లేదంటున్నారు. తమను టెర్మినేషన్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదంటున్నారు. నోటిఫికేషన ద్వారా నియామకమైన తమకు న్యాయపరంగా సర్వీస్ క్రమబద్దీకరణ వర్తిస్తుందంటున్నారు. విధుల్లో జాయిన్ కాకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోనుందో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి

*అర్వపల్లి 09 ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపి భీంరెడ్డి నరసింహారెడ్డి 15వ వర్ధంతి అర్వపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు తుంగతుర్తి డివిజన్ ఇన్చార్జి ఈదురు వీరపాపయ్య భీంరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహా సభ నాయకులు దడిపెల్లి వెంకట్, భీంరెడ్డి నరసింహారెడ్డి అభిమాన సంఘం నాయకులు బింగి వెంకన్న యాదవ్, ఆంజనేయులు, కొమురెల్లి, భిక్షం, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నాసర్‌రెడ్డి

*తిరుమలగిరి సాగర్, మే 9, ప్రభాతవార్త:*



ఇటీవల తేనెటీగలు దాడి చేయగా ప్రమాదవశాత్తు గాయాలైన కుటుంబాలను పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి పరామర్శించి మంగళవారం వారికి ఆర్థిక సహాయం అందజేశారు. తిరుమలగిరి సాగర్ మండలంలోని శ్రీరాంనగర్ (బడాయిగడ్డ)లో తేనెటీగల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదవశాత్తు తేనెటీగలు దాడి చేయడంతో వారు పలు ప్రైవేటు అస్పత్రుల్లో చికిత్స నిర్వహించుకున్నారు. వీరిలో కొంత మందికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. తురక లక్ష్మి కుమారుడు తీవ్రంగా గాయాలై బాధపడుతుండడంతో వారికి అర్థిక సహాయంగా రైస్ బ్యాగ్ అందజేశారు.

## మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలి

*అనంతగిరి, మే 9 ప్రభాతవార్త*



మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రో గ్రాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఉచిత ఆన్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 నెంబర్‌కు కాల్ చేసి ఉచిత సలహాలు, సూచనలు తీసుకోవచ్చని తెలిపారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని భాదపడే విద్యార్థులు 14416కు ఫోన్ చేయాలని, ఇది ఉచిత సేవ అని తెలియజేశారు.విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, మార్కులు తక్కువ వచ్చినంత మాత్రాన అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యుల ప్రేమ, సహకారం, ఆప్యాయలతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ రాగమౌనిక, రత్నమేరీ, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంపై అవినీతికి పాల్పడిన వారిపై న్యాయ విచారణ జరిపించాలి

*తుంగతుర్తి 09 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను రాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతం చేయాలని కోరుతూ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగానే ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న దళితుల జీవితాల్లో ఒక మార్పు తీసుకరావడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళాత బంధు పథకంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం కోటేషన్ల పేరుతో మధ్య వర్తుల ప్రమేయంతో లక్షలాది రూపాయలను కొల్లగొట్టి దుర్వినియోగం చేయడం అంటే ఇది దళితులను దగా చేయడమేనని అన్నారు. దళిత బంధు పథకంలో లబ్దిదారుల నుండి తీసుకున్న డబ్బులను వెంటనే ప్రతి లబ్దిదారుడికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఈ పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్లు ఇవ్వకూడదని వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి తెలంగాణ సర్పంచ్‌ల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు హాజరి శ్రీనివాస్, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి బాలయ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరి శ్రీను, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు అంజయ్య, ఎంఎస్‌సితుంగతుర్తి మండల సీనియర్ నాయకులు శ్రీను, ఎంఎస్‌పి తుంగతుర్తి మండల ఇన్చార్జి ప్రశాంత్, ఎంఎస్‌పి తిరుమలగిరి మండల నాయకులు పరుశరాములు, ఎంఎస్‌పి నూతనకల్ మండల ఇన్చార్జి గంగరాజు, ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి మండల సీనియర్ నాయకులు సత్యం, ఎంఎస్‌పి మద్దిరాల మండల కమిటీ ఇన్చార్జి శ్రీకాంత్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ గ్రామంలో కామ్రేడ్ మారోజు వీరన్న పాట షూటింగ్ సందడి

*తుంగతుర్తి 09 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమ సినీ గాయకురాలు మధుప్రియ మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మంగళవారం షూటింగ్ సందర్భంగా సందడి చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో దళిత బహుజన ఉద్యమకారుడు కులవర్గ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న పాట షూటింగ్ చేశారు. దీంతో గ్రామంలో మారోజు వీరన్నపై పాట షూటింగ్ చేస్తున్నారని తెలియగానే గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి షూటింగ్‌ను వీక్షించారు. వారితో పాటు తెలంగాణ ఉద్యమ జానపద కవి గాయకులు బుర్ర సతీష్‌గౌడ్, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపక సభ్యులు అంతడుపుల నాగరాజు, తెలంగాణ ఉద్యమ గాయకులు మద్దెల సందీప్‌కుమార్,



తెలంగాణ ఉద్యమ జానపద గాయనీ రేలారే గంగ, తెలంగాణ ఉద్యమ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్, డిఓపి కమ్మి, స్థానిక సర్పంచ్ విజయ్, నాగరాజు, ఉద్యమ నాయకులు మోడేపు వీరన్న, ఏలే శ్రీనివాస్, పాక ఉపేందర్, నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందాలచే ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

*తుంగతుర్తి 09 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాటల మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తిరుమలగిరి సాగర్, మే 9, ప్రభాతవార్త:*

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో దశ నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో



ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కంటి వెలుగు కేంద్రాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి, కోమళ్ల బుచ్చిబాబు, నాగెండ్ల శివారెడ్డి, పేరం వెంకటయ్య, చావ్వా కోటిరెడ్డి, వల్లపు నాగరాజు, నితన్‌కుమార్, బ్రహ్మం, అశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరం

*తిరుమలగిరి సాగర్, మే 9, ప్రభాతవార్త:*



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం నిరుపేదలకు వరమని తహసీల్దార్ పాండునాయక్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి, చింతలపాలెం ఎంపీటీసీ పెద్దమాం కాశయ్య తదితరులు ఉన్నారు.

# సైదయ్య స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలి

పెన్‌పహాడ్, మే 9, ప్రభాతవార్త: శౌర్యాల సైదయ్య స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామంలో జరిగిన శౌర్యాల సైదయ్య 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించి మాట్లాడారు. నాగులపాటి అన్నారం సీపీఎం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించిన యోధుడు సైదయ్య అన్నారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం అరాచక వాదుల ఆగడాలను ఎదిరించి పోరాడిన ధైర్యవంతుడని కొనియాడారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమరుడు సైదయ్య స్ఫూర్తితో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి రుణపంగ కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి అయితబోయిన సత్యం, శౌర్యాల జానయ్య, చారి, గ్రామపంచాయితీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు దనియాకుల శ్రీను, మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, ముదిగొండ వీరస్వామి, పట్టేటి బిక్షం, నకిరేకంటి నర్సయ్య, గర్నె నాగరాజు, ప్రసాద్, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం చెల్లించాలి

ఆలేరు, మే 9, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ముందు అఖిలభారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో దర్నా నిర్వహించడం చేపట్టారు. మంగళవారం రోజున స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ఇద్రిస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల బారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 16 నుంచి నేటి వరకు కురిసిన వర్షాలతో వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని కావున వెంటనే ప్రభుత్వం వారికి ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, మామిడాల బాల మల్లేష్, ఎర్రంబెల్లి ఐలయ్య, దారా బాస్కర్, బూస శ్రీశైలం, ఇక్కిరి సిద్ధులు, మారుజోడు సిద్దేశ్వర్, మాలోతి మోతిలాల్, ఇక్కిరి శ్రీను, పైసా రాందాస్, ఐల యాకయ్య, కోలాసోములు, నేరేడు స్వామి, ఇక్కిరి బీరయ్య, గడ్డం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. న్యాయ పంటలు సాగు పంట మార్పిడి కింద గొలనుకొండ గ్రామంని ఎంపిక చేయడం జరిగింది. ఇందుకు గాను గ్రామంలో 30 మంది రైతులను ఎంపిక చేసి వాళ్లతో పంట మార్పిడి చేపించడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా రైతులు ఒక్క వరి పంట మీదనే ఆదారపడకుండా ఇతర పంటలు సాగు చేసి ఆదాయం పెంచుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి అసిస్టెంట్ ప్రొపెసర్ శిరీష, సునీత, ఆలేరు ఏడిఏ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అదికారి సైదులు, పశు సంవర్ధన శాఖ అదికారి డాక్టర్ నవీన్, పట్టు పరిశ్రమ అధికారి వీరకుమార్, ఎరువకా సైంటిస్ట్ డాక్టర్ అనిల్, ఏఓ శాలిని, గొలనుకొండ సర్పంచ్ గొలనుకొండ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆలేరు, మే 9, ప్రభాతవార్త: సామాజిక సేవలో పూర్వ విద్యార్థులు బాగస్వాములు కావాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. మంగళవారం గుండ్లగూడెం లోని కెబీఆర్ గార్డెన్‌లో మండలంలోని శారాజీపేటలోని ఉన్నత పాఠశాలలో 1989/90 పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థానాలకు చేరుకున్న, పుట్టిన ఊరికి, కన్న వాళ్లకు సేవలు అందించ గలిగినప్పుడే మానవ జన్మ ఉత్తమ మౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు వెంకటేష్, బాబు, మురళి, రాములు, అశోక్, బాలరాజు, రమేష్, విజయ, అరుణ, సుభద్ర, గౌసియా, వెంకటయ్య, ఆంజనేయులు తదితరులున్నారు.

# స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు

ఆలేరు, మే 9, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో గత నాలుగు సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 40 రోజులుగా చేస్తూ అధికారులకు వినతి చేస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంగళవారం రోజున బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడంతో వివిధ వ్యాపార సంస్థలు, వైన్ షాపులో పెట్రోల్ బంకులో స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు.

# పంట మార్పిడిపై అవగాహన సదస్సు



ఆలేరు, మే 9, ప్రభాతవార్త: ఆలేరు మండల కేంద్రంలో గోలనుకొండ గ్రామంలో రైతు వేదికలో ప్రొపెసర్, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈఈఇ శైలజ ఆధ్వర్యంలో రైతులకు పంట మార్పిడి విధానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రైతులకు వచ్చే యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు పంట మార్పిడి కింద గొలనుకొండ గ్రామంని ఎంపిక చేయడం జరిగింది. ఇందుకు గాను గ్రామంలో 30 మంది రైతులను ఎంపిక చేసి వాళ్లతో పంట మార్పిడి చేపించడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా రైతులు ఒక్క వరి పంట మీదనే ఆదారపడకుండా ఇతర పంటలు సాగు చేసి ఆదాయం పెంచుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి అసిస్టెంట్ ప్రొపెసర్ శిరీష, సునీత, ఆలేరు ఏడిఏ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అదికారి సైదులు, పశు సంవర్ధన శాఖ అదికారి డాక్టర్ నవీన్, పట్టు పరిశ్రమ అధికారి వీరకుమార్, ఎరువకా సైంటిస్ట్ డాక్టర్ అనిల్, ఏఓ శాలిని, గొలనుకొండ సర్పంచ్ గొలనుకొండ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ఆత్మకూర్ఎస్, మే 9, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామంలో తెగిపడిన విద్యుత్ షాక్‌తో సోమవారం సాయంత్రం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గేదె మృతి చెందిన గ్రామం సమీపంలోని ఎల్లమ్మ కుంటగాలి దుహారానికి తెగిపడిన విద్యుత్ తీగలని విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో ముడుపు రాములమ్మ పొలంలో మెయిన్ తీగలు తెగిపడిఉన్నవి. మేతకోసం వెళ్లి శెట్టిగూడెం గ్రామానికి చెందిన గజ్జి రాములు తీగలు తగిలి కరెంట్ షాక్‌తో మృతి చెందినది సుమారు 60 వేలు ఉంటుందని తెలిపారు.

# ఇంటర్‌లో మోడల్ స్కూల్ ప్రతిభ

పెన్‌పహాడ్, మే 9, ప్రభాతవార్త: మంగళవారం విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండల





పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరచ్చినట్లు ప్రిన్సిపల్ గుంజా ప్రమీల తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ఇలా





ఉన్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో కె. సిద్ధు చారి 1000/923, బైపీసీలో ప్రసన్న 1000/949, సీఈసీలో ఆర్ కావ్య 1000/855 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నారని ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ఏ ఇందు ప్రసన్న 470/438, బైపీసీలో జీ మౌనిక 440/305, సీఈసీలో సిహెచ్ ప్రసన్న 500/367 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

పెన్‌పహాడ్, మే 9, ప్రభాతవార్త:



విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగెల్లి సందీప్(సాయి) తన ఇంట్లోని బావికి మోటార్ ఫిట్టింగ్ చేస్తుండగా మోటరులోని ఒక వైరు తెగి అతని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి తండ్రి జానకిరాములు తల్లి అనసూయ ఉన్నారు. అతనీ మృతితో గ్రామంలో విషాయచాయలు అలుముకున్నాయి.

## సమ్మె పేరుతో బంగారు భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, మే 9, ప్రభాతవార్త: సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరాలని



జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ప్రకటనలో పేర్కొన్నారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సమ్మెలో కొనసాగడం చట్ట విరుద్ధమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పతంతో విధులలో చేరేందుకు ఒక అవకాశం ఇచ్చిందన్నారు. వీధుల్లో చేరని వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. సమ్మె పేరుతో బంగారు భవిష్యత్తు ఆగం చేసుకోవద్దని సూచించారు.

## హనుమాన్ జయంతి ఉత్సవం దిగ్విజయం చేయాలి

హుజూర్‌నగర్ రూరల్ మే 9 ప్రభాతవార్త



గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 12నుండి 14వతేది వరకు జరుగు హనుమాన్ జయంతి ఉత్సవాలను గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరరావు తెలిపారు. 12వ తేది నుండి 14 వరకు స్వామివారికి అనేక అర్చన నిర్వహిస్తారని భక్తులకు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. 14వ తేది ఆలయప్రాంగణంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఈవో టివి. చలపతి, నిడిగొండ నారాయణ, నేలపట్ల రాఘవయ్య, పొదిల గోపాలకృష్ణ, పెరూరి వెంకటేశ్వరరావు, చీకూరి సైదయ్య, నందిగామ సైదమ్మ, శ్రీను, అలహరినర్సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ శేషగిరిరావు

పెన్‌పహాడ్, మే 9, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మహమ్మదాపురం, దర్మపురం, మాచారం, కొనుగోలు కేంద్రాలను మంగళవారం తాసిల్దార్ శేషగిరిరావు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు ఏఓ కృష్ణ సందీప్, ఏపీఎం అజయ్‌నాయక్, ఎఆర్ఐ సుందరి మట్టయ్య, రైతులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# మండలస్థాయి సిఎం కప్ 2023ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ మే 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్‌కప్ 2023ను మండల స్థాయిలో విజయవంతం చేయాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చీఫ్ మినిస్టర్స్ కప్ 2023కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయ సమా వేశం నిర్వహించారు. తదనంతరం వారు మాట్లాడుతూ మండలస్థాయి చీఫ్ మినిస్టర్స్‌కప్ 2023కు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఎస్ ఎస్‌పి క్యాంప్‌నందు ఈనెల 15వ తేదినుండి 17వరకు ఉదయం 9గంటల నుండి నిర్వహించబడునని, ఈ కప్ పోటీలకు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల వరకుగల యూత్ అర్హులని, ఈ పోటీలు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పురుషు లకు, మహిళలకు నిర్వహించబడతాయని, ఈ పోటీలలో మండలంలోని అన్ని గ్రామాల యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యువత జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రాణించి మండలానికి పేరు తీసుకురావాలన్నారు. గ్రామ స్థాయిలో వివిధ ప్రజాప్రతినిధులు, యువత అధికంగా పాలొ ్గనేట్లు సహకరించాలన్నారు. ఈ ఆటలపోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శాంతకుమారి, డిప్యూటీ తహసిల్దార్ సుధారాణి, మున్సిపాల్టీ కమీషనర్, సూపరిండెంట్ నర్సిరెడ్డి, సీనియర్ అసి స్టె ంట్ చంద్రకళ, పీఈటీలు సునీల్, బ్రహ్మారెడ్డి, శ్రీధర్, రవీంద్రరెడ్డి, విజయ్, సిఆర్‌పి సైదులు తదితరులు పా ల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకుందాం..

హుజూర్‌నగర్‌రూరల్ మే 9 ప్రభాతవార్త

లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలకూరి బాబు అనా న్నరు. బిజెపి హటావో, దేశ్‌కో బచావో భాగంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని మండలంలోని అమరవరం గ్రామంలో మంగళవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మంటగలిపే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వలన వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి రైతుల ఆగ్రహానికి గురై చివరకు చట్టా లను రద్దు చేసిందన్నారు. బూరుగడ్డ, సీతారాంపురం గ్రామాలలో ఉన్న డబల్‌బెడ్‌రూం ఇండ్లను పేద ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలు రైతుసంఘం కార్యదర్శి కాసోజు సూర్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి అనంతు వీరబాబు, సహాయ కార్యదర్శి కందుల వెంకటేశం, పి.వాసుదేవరావు, పాలకూరి నాగార్జున, ప్రజానాట్య మండలి కళాకారులు గోపన బోయిన వెంకటేశ్వర్లు, బాదె నర్సయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళ క్రీడాకారులకు న్యాయం చేయాలి

మేళ్ళచెరువు మే 9 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం మహిళ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా, నిరసన సభలోభారత జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్య క్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ మహిళ క్రీడాకారులకు న్యాయ ం చేయాలని, రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ క్రీడాకారులను వేధిస్తున్న ఎంపి చరణ్‌సింగ్‌పై చట్టపరమైన కఠిన చర ్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళ క్రీడాకారులకు రక్షణ కల్పించి, ప్రోత్స హించి కేంద్ర ప్రభుత ్వం అండగా ఉండాలని కోరారు. పలు మహిళలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమాలలో ఉప్పతల కోటమ్మ , ఉమ, కామేశ్వరమ్మ , యలగందుల కస్తూరి, రమణ, నాగమణి, రాజేశ్వరి, సంధ్య.సాంబ, కామేశ్వరమ్మతోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలు

నిడమనూరు, మే 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని వేంపాడు స్టేజి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరిగూడెం నుండి మిర్యాల గూడ దారిలో వేంపాడు స్టేజి వద్ద ప్రయాణీకులతో వెళ్తున్న ఆటో ప్రయాణీకులను దించే క్రమంలో రోడ్డు పక్కన నిలిచింది. అదే సమయంలో వెనుక నుండి అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన లారీ ఆటోను వెనుక నుండి ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న కుంభం సాంబశివరావు, కుంభం మ ంగమ్మ, పేర్ల వెంకటమ్మ, కంపెల్లి ధనలక్ష్మి, కాంసాని దుర్గయ్య, కాంసాని శ్వేత, కంబసాని దుర్గయ్య, అశోక్‌లకు గాయాలయ్యా. అశోక్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బత్తుల సుధాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్లటౌన్ మే 9 ప్రభాతవార్త







ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్స్ గుడిపాటి లక్ష్మయ్య, వెంకటరెడ్డిలు మంగళవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసిలో కె.ప్రియాంక 918/1000, ఎంపిసిలో జి.మమత 912/1000, స్పందన జూనియర్ కళాశాలలో ద్వి తీయ సంవత్సరం బైపిసిలో పి.మంజుల 934/1000, చిత్రం చందు 869/1000, ఎంపిసిలో ఉప్పాల సరయు 842/1000, విజయలక్ష్మి 839/1000, కొండా సాయికుమార్ 836/1000 మార్కులు సాధించగా కళాశాల అ ధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఇంటర్ ప్రథమంలో మెరిసిన పినాకిల్ విద్యార్థి

నేరేడుచర్లటౌన్ మే 9 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో నేరేడుచర్లలోని పినాకిల్ స్కూల్ పూర్వ విద్యార్థి 465/470 అత్యుత్తమ మార్కులు సాధించినట్లు పినాకిల్ స్కూల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్ మంగళవారం తెలిపారు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన సీలోజు సురేంద్రాచారి సుమలతల కుమారుడు వికాస్ ప్రస్తుతం హైద్రాబాద్ నారాయణ కాలేజీలో విద్యనభ్యసిస్తున్నాడు. 10వ తరగతి వరకు పినాకిల్ స్కూల్‌లో విద్యనభ్యసించాడు. అత్యుత్తమ ఫలితా లు సాధించిన వికాస్‌ను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

# సేవయే వాసవిక్లబ్ లక్ష్యం

## - డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ విజయలక్ష్మి

నేరేడుచర్లటౌన్ మే 9 ప్రభాతవార్త



సేవయే వాసవి వనితాక్లబ్‌ల లక్ష్యమని డిస్ట్రిక్ట్ కా ్యబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. మంగళవారంనేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సింగిరికొండ లచ్చయ్య ఇందిర దంపతులు మజ్జిగ,పొలిశెట్టి అశోక్ సరస్వతి దంపతులు 25కిలోల బియ్యం విరాళంగా ఇవ్వగా, నెలవారీ వృద్ధాప్య పింఛన్, 5గురికిరూ.200లు, చిరువా ్యపారులకు విసనకర్రలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి సేవలందించడానికి వాసవి వనితాక్లబ్‌లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, గజ్జెల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, వాసవిక్లబ్ కోశాధికారి పొలిశెట్టి అశోక్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరి నటరాజ్,పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యనందించేందుకే మన ఊరు -మన బడి

మఠంపల్లి మే 9 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకే బిఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంపిపి ముడావత్ పార్వతి అన్నారు. మంగళవారం మండలంలోని చౌ టపల్లి గ్రామంలో మన ఊరు- మన బడి కార్య క్రమాన్ని జడ్‌పి హైస్కూల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడం, పేద, మధ్య తరగతి విద్యార్థు లకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ఈ కార్య క్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ విద్యావిధానాన్ని తీసుకువచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి వారిని ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు- మన బడి కా ర్యక్రమాన్ని ప్రారంభించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండెపంగు నరేష్ కృష్ణవేణి, ఎంపిటిసి గుండెపంగు సైదాకుమారి, ఎంపిఓ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లూర్దుమరెడ్డి, విద్యాకమిటి చైర్మ న్ కత్తి వీరయ్య, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత రమేష్‌కు అభినందనలు

అనంతగిరి, మే 9 ప్రభాతవార్త

భారత్ కంప్యూటర్ సమాఖ్య హైద్రాబాద్ విభాగం వారి నుండి ప్రముఖ



విఆర్ కన్సల్టెంట్ ప్రతినిధి రమేష్ ఈ నెల 6వ తేదీన ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న స ందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి శివప్రసాద్, యాజమాన్య ప్రతినిధులు జైపాల్‌రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతిరావులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిలర్ తనిఖీ సలహాదారులుగా అనేక సూచనల ద్వారా కళాశాలలో విద్యార్థులకు, పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగ నైపుణ్యాలు, సలహాలు, సూచనలు అందించారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు, అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

**: సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్**

*చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త*



జ్ప్రజాసా వ్యామ్యయుతంగా హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సరికాదని, వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో ప్రజా సంఘాల జిల్లా స్థాయి సమావేశం కొండమడుగు నర్సింహా అధ్యక్షతన మంగళశారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గత పది రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలు జరుపకుండా వారిని విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగించేస్తామని ప్రభుత్వం బెదిరింపులకు పూనుకోవడం సరైంది కాదన్నారు. ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా ఎంపిడిఒకు వినతిపత్రాలు అందించి ఆందోళనకు సంఘీభావం తెలపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, మాటూరి బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, బందారు నర్సింహా, జెల్లెల పెంటయ్య, సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, గుంటోజు శ్రీనివాసచారి, చీరిక అలివేలు, వనం ఉపేందర్, మొరిగాడి రమేష్, చీరిక సంజీవరెడ్డి, గాలిరు కిష్టయ్య, ఈర్లపల్లి ముత్యాలు, నందీశ్వర్, పల్లె మధుకృష్ణ తదితరులున్నారు.

# వరి ధాన్యంను వేంగవంతగా కాంటాలు వేయాలి : ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

*చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త*



జ్ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను త్వరిత గతిన కాంటాలు వేసి కొనుగోలును మరింత వేగవంతం చేయాలని చౌటుప్పల్ ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి సూచించారు. చౌటుప్పల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో మసీదుగూడెం, పెద్దకొండూరు, నేలపట్ల, జైకేసారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యంను ఆయన పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో జాప్యం చేయకుండా కాంటాలను మరింత వేగవంతం చేస్తూ కొను గోలు చేసిన ధాన్యంను వెంటనే మిల్లులకు చేరవేయాలన్నారు. లారీల సమస్యలపై కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. అనంతరం శుభోదయం రైస్ మిల్లును ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, ఎఓ ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, గుండెబోయిన రూపమ్మ, మల్లయ్య, సిఇఒ ఎరుకల రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

## నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

*బీబీనగర్, మే 9 (ప్రభాతవార్త*



దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పారదర్శకమైన పథకాలను అమలు చేస్తుందని బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ అన్నారు. మంగళవారం బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన బుయ్య సాంబయ్యగౌడ్‌కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.18 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బుయ్య కిషోర్, జక్కి వెంకటేశం, సుర్వి బసవరాజ్, అశోక్, దొంతిరెడ్డి సత్తిరెడ్డి, పబ్బతి లక్ష్మయ్య, రాగి జగదీష్, జక్కి రాజు, తెల్జూరి భిక్షపతి, ఎండి.కాసీం, గుంటిమీది జంగయ్య, జక్కి నరసింహా, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## పేద ప్రజలకు ఆసరా సిఎంఆర్ఎఫ్ పథకం

*బీబీనగర్, మే 9 (ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తూ, సబ్బండ వర్గాల ఉన్నతికి నిరంతరం కాంక్షిస్తూ, సంక్షేమ పథకాలను కేసిఆర్ అమలు చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో బీబీనగర్‌కు చెందిన కె.నర్సిరెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన రూ.60 వేల చెక్కును సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దస్తగిరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్‌గౌడ్, వార్డు సభ్యులు పొట్ట అంజి, పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, ఎలుగల నరేందర్, బొర్ర వెంకట్‌రెడ్డి, బింగి చంద్రశేఖర్, టంటం గణేష్ తదితరులున్నారు.

## వరి ధాన్యంను దించుకోవాలని రైస్ మిల్లు వద్ద రైతుల ఆందోళన

*బీబీనగర్, మే 9 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం బట్టు గూడెం గ్రామంలోని కాదంబరి రైస్ మిల్లు యాజమాన్యం వరి ధాన్యంను తీసుకోవడం లేదని మంగళవారం సింగిల్‌విండో ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వ ర్యంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ గత 15 రోజుల క్రితమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకుని వరి ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ కాదంబరి రైస్ మిల్లు యాజమాన్యం ధాన్యంను తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. వెంటనే వరి ధాన్యంను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గడ్డం బాలక్రిష్ణ, నాయకులు పురుషోత్తంరెడ్డి, రైతులు తదితరులున్నారు.

## నూతన ఎస్ఐ యుగేందర్‌గౌడ్‌ను సన్మానించిన పింగల్ అన్న సేవాదల్ సభ్యులు

*బీబీనగర్, మే 9 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యుగేందర్‌గౌడ్‌ను మంగళవారం పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, యువజన విభాగం అదయక్షులు ఎలుగల నరేందర్, బొర్ర వెంకట్‌రెడ్డి, బింగి చంద్రశేఖర్ యాదవ్, కాసుల అజయ్‌కుమార్‌గౌడ్ తదితరులున్నారు.

# నూతన కోర్టు భవన నిర్మానానికి నిధులు కేటాయిస్తా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కొత్త కోర్టు కేటాయించిన లక్కారంలోని సర్వే నెం. 50లోని 5 ఎకరాల స్థలంలో నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని చౌటుప్పల్ న్యాయవాధులు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. చౌటుప్పల్‌లో భవిష్యత్తులో మరిన్ని కోర్టులు వచ్చే అవకాశం ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంటనే స్పందించి నూతన కోర్టు నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శ జెల్లా రమేష్, కోశాధికారి పి.మైపాల్‌రెడి ,డ లైబ్రరీ సెక్రటరి జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధి స్వాతి, సీనియర్ న్యాయవాదులు కానుగుల వెంకటయ్య, మక్తల్ నర్సింహా, నాగరాజు, శ్రీశైలం, ఎండి.ఖయ్యూం పాషా తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



*చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంకు చెందిన వర్గం మహేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.60 వేల చెక్కును చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం కృష్ణ, ఆకుల యాదిరెడ్డి, కాసర్ల నర్సిరెడ్డి, ఎర్ర కిష్టయ్య, వర్గం జంగయ్య, ఎర్ర స్వామి, లందగిరి యాదయ్య, గుండెబోయిన కలమ్మ, గోపనబోయిన నర్సింహా, ఎర్ర యాదయ్య, శంకర్, బాలరాజు, దంటిక లింగస్వామి, రేఖ మల్లేశం, శ్రీను, చక్రవర్తి, ముత్యం, లింగస్వామి, స్వామి, రవి, నరేష్, శ్రీధర్, శ్రావణ్, దిలీప్, లింగస్వామి, ఖరీమ్, బుచ్చయ్య, రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*సంస్థాన్‌నారాయణపురం, మే 9 (ప్రభాతవార్త*



నేరాలను నియంత్రించడంలో సిసి కెమారాల ప్రాముకృత చాలా ఉందని, ఇందుకోసం గ్రామ గ్రామాన సిసి కెమరాలను విరివిగా ఏర్పాటు చేసు కోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నారాయణపురం లోని ప్రాచీన ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను ఆయన మంగళవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి గాలయ్య, ఆలయ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

# అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం

**పట్టణ వీధుల్లో సుడిగాలి పర్యటన**

**ప్రతి పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి**

**- ఎమ్మెల్యే**



*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో నియోజకవర్గంలోని ప్రతిపల్లె, పట్టణాలలో కూడా సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం నెద్ద పీట వేసింది నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం ఆయన నార్కట్‌పల్లి పట్ట:లోని పలు వీధుల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి ఇటీవలి పూర్తయిన సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీలు మరియు ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మమేకమై మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరికి మంచి విద్య , వైద్యం , కోసమే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. మంచి విద్యను అందిచడమే లక్ష్యంగా ఇటీవలి ఎంతో కాలంగా వేచి చూస్తున్న జూనియర్ కళాశాలను ముఖ్యమంత్రి చలువతో మంజూరుచేయించానని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ తమ తరఫున ఒక్కో విద్యార్థినీ, విద్యార్థులను కళాశాలలో చేర్పించాలని, నిరుపేదలు ఎవరూనా ఉండి వసతి సౌకర్యం కష్టంగా ఉన్నవారిని తమ దృష్టికి తీసుకువస్తే వారికి వసతి కూడా కల్పించేందుకు పూర్తి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలోని అన్ని వీధుల్లో కూడా సిసి రోడ్డు పనులు పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందని , పట్టణ అభివృద్ధికి పార్టీలకతీతంగా పూర్తి మద్దతు తెలుపుతామని ప్రజలు ఆయకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, బొబ్బలి శ్రవణ్, నడింపల్లి నరేశ్, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పూజలుచేసిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*



మండలంలోని పోతినేనిపల్లి గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*

ఫడర్ లైన్‌కు తగిలే చెట్టు కొమ్మలు తొలగించే కారణంగా మండలంలోని నెమ్మాని, నక్కలపల్లి, అక్కెనపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోగల నక్కలపల్లి, అక్కెనపల్లి, పోతినేనిపల్లి, జువ్విగూడెం, తిరుమలగిరి, తొండల్‌వాయి, నక్కలపల్లి, శాపల్లి, చిన్నతుమ్మలగూడెం, అమ్మనబోలు , పల్లెపహాడు మరియు సంబంధిత గ్రామాలలో ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

**సిఎం కప్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష**

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఈ నెల 15 నుండి 17 వరకు నిర్వహించనున్న మండల స్థాయి క్రడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి పోటీలలో భాగంగా కబడ్డీ, వాలిబాల్, అథ్లెటిక్స్ (100 మీ.పరుగు పందెం, షాట్‌పుట్) ఆటలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా పోటీలలో పాల్గొనే వారు ఈ నెల 11 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధుల అందరూ తమ తమ గ్రామాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని కోరారు. మరిన్ని వివరాలకు నార్కట్‌పల్లి జడ్‌పిహెచ్‌ఎస్ పిడి రామస్వామి (8328384255), విజయభాస్కర్‌రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ఎంపిడి (9966288539)లలో సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎమ్మార్వో, ఎంఈఓ, మరయిఉ పిఈటీలు పాల్గొన్నారు.

## సత్తయ్యకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల సత్తయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

*మర్రిగూడ, మే 9 ప్రభాతవార్త*

గత 28 రోజులుగా సర్వీస్ క్రమబద్ధీకరణ కోసం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శాంతియుత నిరహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన పట్ల ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో చేరాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో మంగళవారం మండలంలోని 16 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులలో మేటిచందాపురం గ్రామపంచాయితీ కార్యదర్శి డి. మల్లేష్, నామాపురం కార్యదర్శి ఆర్.బాబు, సరంపేట కార్యదర్శి కె. రాకేష్, రాజపేట తండా కార్యదర్శి కె. ప్రణీతలు మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు ప్రభుత్వ ఆదేశాల మేరకు విధుల్లో చేరగా కొండూరు గ్రామానికి చెందిన జె. అక్షిత సెలవుల్లో ఉన్నందున నేడు విధుల్లో చేరారు. కాగా మిగిలిన 11 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాత్రం మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరలేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన చిట్టిపోలు మణెమ్మ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం ఆమె నివాసానికి వెళ్ళి సంతాపం తెలుపుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమం మహిళలకు వరం

*అనంతగిరి, మే 9 ప్రభాతవార్త*



ఆరోగ్య మహిళ కార్యక్రమం మహిళలకు వరమని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామంలోని మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత, స ంతానలేమి, పోషక లోపాలు, క్యాన్స ర్ స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ సేవలు, ఇతర సమస్యలు లైంగిక వ్యాధులు తదితర అంశాలపై ప్రత్యేక వైద్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ రాగమౌనిక, రత్నమేరి, శైలజ, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ మృతికి సంతాపం

*మర్రిగూడ, మే 9 ప్రభాతవార్త*



మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన డిఆర్‌డిఎల్ ఉద్యోగి నారోజు రవీంద్రాచారి మాతృమూర్తి లక్ష మ్మమ్మ సోమవారం సాయంత్రం హైద్రాబాద్‌లో మృతి చెందారు. మంగళవారం స్వగ్రామమైన తిరుగండ్లపల్లిలో బంధువులు, గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె పార్థివదేహానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కళ్లెం జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు సం ప్రదాయ ప్రకారం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొల్కులపల్లి శంకర్, సర్పంచ్ అయితపాక జంగయ్య, పోలే జంగయ్య, రామచంద్రారెడ్డి, జంగారెడ్డి, జంగయ్య, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తహసీల్దార్‌కు వినతి

*నాగారం 09 ప్రభాతవార్త*

భారతదేశంలో ఉన్న పౌరులందరికి భారత రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేసి రాజ్యాంగంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవవారం తహసీల్దార్ హరిచంద్రప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ భారతదేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగంపై 90 శాతం ప్రజలు అవగాహన లేకుండా ఉన్నారని అన్నారు. ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వలన ప్రజాస్వామ్య విలువలు పొందలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా కోశాధికారి శ్రీనివాస్, మండల నాయకులు నాగార్జున, అంజి, ప్రవీణ్, యాదగిరి, విజయ్, ఉపేందర్, వీరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సినీ ఫక్కీలో రూ.1.90 లక్షల చోరీ

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఇద్దరు వ్యక్తులు సినీ ఫక్కీలో చోరీకి పాల్పడి ఓ వ్యక్తి దగ్గర నుండి రూ.1.90 లక్షల చోరీ చేసిన సంఘటన శాలిగౌరారంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన సుల్తాన్ వెంకటయ్య గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వారం రోజుల క్రితం ధాన్యం విక్రయించాడు. ధాన్యం డబ్బులు బ్యాంకులో పడగా భార్యతో కలిసి మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకుకు వచ్చి రూ.1.90 లక్షలు డ్రా చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద సంతలో కూరగాయలు కొంటున్నారు. అప్పటికే కాపుగాసిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు రైతు వెంకటయ్యపై మత్తు మందు (దురద మందు) స్ప్రే చేశారు. నీ మీద పురుగులు పాకుతున్నాయని మాయ మాటలు చెప్పగా బాధిత రైతు చొక్కా విప్పి చూసుకుంటున్న క్రమంలో బ్యాగులోని డబ్బులు కాజేసి పరారయ్యారు. బాధితుడు తేరుకునే లోపు చేతిలో ఉన్న డబ్బులు మాయం కావడంతో లబోదిబోమనగా అప్పటికే దుండగులు పరారయ్యారు. చేసేదేమి లేక స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన

*చిట్యాల రూరల్, మే 9 ప్రభాతవార్త*



మండలంలోని సుంకెనపల్లి గ్రామంలోని శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయ సమీపంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కకి ౭రేణి బొందయ్య మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్యయాదవ్, ఉపసర్పంచ్ రవీందర్, ఆలయ అధ్యక్షుడు ఎ ర్రగోని మల్లేశం, అయిలయ్య, బుచ్చయ్య, ఆవుల కృష్ణ, పంతంగి మదనాచారి, ఆవుల నాగరాజు యాదవ్, ఆవుల రకుణమ్మ, బాతరాజు రమేష్, కొత్త యాదమ్మ, అంబాల నర్సింహ, బుంగ కిరణ్, రాములు, యాకారి నరేందర్, బల్గూరి సైదులు, యాదయ్య, సైదులు, శ్రీశైలం, అమరేందర్, మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని వినతి

*చిట్యాల, మే 9 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుముల అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం అవినీతి అక్రమాలకు తావు లేకుండా నిజమైన లబ్ద్దిదారులకు మేలు జరగాలంటే నగదు బదిలీ ద్వారా కార్యక్రమాన్ని అమలు చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత గొర్రెల పంపిణీలో అనేక అవినీతి అక్రమాలు జరిగి మధ్య దళారులు కొంత మంది అధికారులు లాభపడగా గొర్రెలను అమ్ముకున్నారనే పేరుతో నిజమైన లబ్దిదారులపై కేసులు నమోదు చేశారన్నారు. రెండవ విడతలో కూడా పాత పద్దతిలోనే అమలు చేయడం వలన అవినీతి అక్రమాలు జరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. విధానంతో గొర్రెల కాపరులకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల అధ్యక్షులు కంపె నరేష్, ఆవుల నర్సింహ, బుర్ర మల్లేష్, రెముడాల ఆనంద్, నక్కనబోయిన రాజయ్య, ఆగు అశోక్, జడల రవి, రెముడాల గట్టయ్య, అవిశెట్టి నరసింహ, చిరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందుగులలో కొనసాగుతున్న కంటివెలుగు

*మాడ్గులపల్లి, మే 9 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామ పంచాయితీలో కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నీతినూరి సుశీల, కుడికాలు విరిగి కొన్ని సంవత్సరాలుగా మంచానికి పరిమితమై ఉండగా ఇంటికి వెళ్లి కంటి పరీక్షలు చేయగా కళ్లద్దాలు ఆర్డర్ పెట్టడం జరిగింది. కట్టా భాగ్యమ్మ, పోలియో వ్యాధితో బాధపడుతుండగా ఇంటికి వెళ్లి కంటి పరీక్షలు చేయగా దగ్గరచూపు సమస్య అద్దాలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈసందర్భంగా క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.ఫర్దోజ్ ఫార్ఝదా మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.



కంటిచూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుందని, డిస్క్రైబ్ అద్దాలను వారం రోజుల్లోగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అప్‌తల్మిక్ ఆఫీసర్ షేక్ కలీమ్ మాట్లాడుతూ అందరహిత సమాజ నిర్మాణం కోసమే ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరి కంటి పరీక్షలను ప్రముఖ వైద్యుల పర్యవేక్షనలో నిర్వహించి అవసరమైన మందులను, కళ్లద్దాలను అందజేస్తున్నా మన్నారు. ప్రజలు ఎవరు కూడా కంటి సమస్యలు బాధపడవద్దనే ముఖ్య లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ వి.సోమయ్య, డిఈఓ అరుణ, ఎఎన్ఎం భవాని, సునీత, సవిత, ఆశాలు చంద్రకళ, గిరిజన, సునీత, యాదమ్మ, కంటివెలుగు డ్రైవర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి

*వేములపల్లి మే 9 ప్రభాతవార్త*

ఐకెపి కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని రైతు సంఘం జాతీయ నాయకులు, మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యానిన మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నెల 15రోజుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండకు ఎండి, వానకు తడిసిపోవడం వలన రైతులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. కేంద్రాల్లో టార్పాల్స్, మంచి నీరు, కరెంటు వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తాం రైతులకు నష్టం కలిగించకుండా చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు వేగవంతం చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అకాల వర్షాలకు అక్కడక్కడా ధాన్యం తడుస్తుంది కావున, రాష్ట్ర ప్రభుత్వం



సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రైతుసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, వేములపల్లి మండల వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డేవిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై తనిఖీలు

*నూతనకల్ 09 ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్)లో 1-12-2019 నుండి 31-03-2023 సంవత్సరం కాల వ్యవధిలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్ఆర్‌పి) గంగరాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరిగిన పనుల ప్రామాణిక కొలతలపై తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ ఈ నెల 9 నుండి 17వ తేది వరకు నిర్వహించి జరిగిన పనులను మెజర్మెంట్ సీట్లో పొందుపరిచి అనంతరం ఉపాధిహామీ కూలీల ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి తదుపరి నివేదికలను పై అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ నెల 18వ తేదిన మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక వేదిక (ఓపెన్ ఫోరం) నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జరిగిన నివేదికలలో ఇంతకు మునుపు ఇచ్చిన ప్రామాణిక కొలతలకు తనిఖీలు నిర్వహించిన కొలతలకు తేడాలు వచ్చినట్లయితే కొలతలలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

## పోస్టు కార్డులతో నిరసన

*చిట్యాల, మే 9 ప్రభాతవార్త*

ఐకెపి వివోఏల సమ్మె 23 రోజులకు చేరిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం మండలంలోని ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పోస్టు కార్డు ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి తమ సమస్యలను ఉత్తరం ద్వారా తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే అన్ని ఆర్డీవో కారా ్యలయాల ముందు రెండు రోజులు ధర్నా కారక్యక్రమాన్ని చేపడతామని అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఏదుళ్ల లక్ష్మి, గుడిసె సువర్ణ, రాచకొండ వెంకన్న, పాక సత్యనారాయణ, గుడిసె పద్మ, అద్దెల ఉమా, విజయలక్ష్మి, ఉయ్యాల శోభ, వనజాకుమారితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



## పూర్తి అంధత్వ నిర్మూలనే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మట్ట బాలమని సుదర్శన్ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్ద రావులపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మట్ట బాలమణి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలలో కంటి వెలుగు అద్భుతమైనదని, పూర్తి అందత్వ నిర్మూలన బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిలక బుచ్చయ్య, ఉపసర్పంచ్ పర్వతం పరమేష్; వార్డు మెంబర్ సంఘం నరసింహ, అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బెదిరింపులు మానుకొని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం చర్చలకు పిలవాలి

గుండాల ప్రభాతవార్త:

గత 11 రోజులుగా శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్/ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులు మానుకొని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారు.



## మొరిపిరాల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలోని మొరిపిరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ సామ



తిర్మల్‌రెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం ద్వారా మీకు చూపుకి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ చక్కటి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెపూల జ్యోతి వెంకటేష్, డాక్టర్ స్వాతి, అప్తామలజీ మహేందర్, ఎంఎల్‌హెచ్‌పీ మాధవి, ఏఎన్ఎంలు ఎల్లమ్మ, కృష్ణవేణి, వార్డు మెంబర్లు ముద్దసాని లక్ష్మీనారాయణ, బెజ్జరబోయిన కృష్ణ, పుట్టల సుగుణ, డీఈఓలు సైదుల్, వెంకటేశ్వర్లు, మానస, ఆశ వర్కర్లు పద్మజ, వనజ, హేమలత, నవ్యశ్రీ, శశిరేఖ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పంచమ వార్షికోత్సవ వేడుకలు

చింతపల్లి,9మే, ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో బొడ్రాయి పంచమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయని చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి తెలిపారు. కన్నుల పండుగాగా నిర్వహించే ఈ వేడుకలకు భక్తులు వేలాదిగా తరలిరావలని అన్నారు. బుధ, గురువారాలలో నిర్వహించే ఈవేడుకలలో గణపతి పూజ, పుణ్యహవాచనం, ఋత్వికరన, మంటప పూజ, సకల దేవతాహ్వానము, హోమం, గణపతి , నవగ్రహ రుద్ర హోమం, మంటప పూజ నిర్వహించబడతాయిని పేర్కొన్నారు. అదేవిదంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని , గురువారం బొడ్రాయికి పంచామృత ఫలోదక, శుద్ధోదక అభిషేకాలు,నమక చమక పంచసూక్త విధాన అభిషేకాలు,పూర్ణాహుతి కార్యక్రమాలు వేద పండితులచే నిర్వహించబడతాయని అన్నారు. అదేరోజు బోనాలతో కార్యక్రమాలు ముగుస్తాయని వెల్లడించారు.

# ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలి

మోత్కూరు ప్రభాతవార్త:

వేసవికాలం మండే ఎండలో చెమటోడ్చి మంచి నీరు కూడా నోచుకోని పేద వ్యవసాయ కార్మికులు కష్టం చేసి, చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి విమర్శించారు. మంగళవారం మోత్కూరు మండలం అంజనాపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి బోల్లు యాదగిరి మాట్లాడుతూ.. చట్టప్రకారం వారం రోజులకు వేతనాలు చెల్లించాలని ఉన్న, మూడు నెలలు గడుస్తున్నా నేటికి వేతనాలు చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఉపాధి చట్టంలో మంచినీరు, టంటె, పార, గడ్డపార లాంటి సౌకర్యాలు కల్పించాలని ఉన్నప్పటికి అవి అమలుకు నోచుకోవటం లేదని అన్నారు. ఎండాకాలం ఎండలు తీవ్రంగా ఉండటంతో ఎక్కువ గంటలు పని చేయించడం వల్ల కూలీలు అనారోగ్యానికి గురై పని ప్రదేశంలో సొమ్మసిల్లి పోతున్నారని వారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన వేతనాలు



చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, పూజారి చంద్రకళ, వరికుప్పల మంగ, బుచ్చమ్మ, ముత్తమ్మ, పోల్లు నర్సయ్య, వరికొప్పుల వెంకన్న, కొల్లు మమత, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, ఉపాధి మెట్లు కూలీలు పాల్గొన్నారు.

# రైతులు వరిధాన్యాన్ని శుభ్రపరిచి మార్కెట్‌కు తీసుకురావాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి మండలంలో పీఏసీఎస్ పోచంపల్లికి చెందిన వరి ధాన్యపు రాశుల కొనుగోలు కేంద్రాలు అయిన పోచంపల్లి, భీమనపల్లి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్ సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేసిన వరి నాణ్యత ప్రమాణ పరీక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వరి ధాన్యాన్ని శుభ్రపరిచి మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. రైతులు వరిలో వేరు వేరు రకాలు అయిన జేజీఎల్ 24423, కేఎంఎం 118, ఎంటీయూ 1153, ఎంటీవో 1010 మొదలైన వాటిని సాగు చేయాలని సూచించారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వ అణచివేత దోరణి సరికాదు

మోత్కూరు ప్రభాతవార్త:

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వ అణచివేత దోరణి సరికాదని, వారిని రెగ్యులరైజ్ చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో గత నాలుగు సంవత్సరాలుగా వారికి నిర్దేశించిన పనులను చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 28 నుండి సమ్మె చేస్తున్నప్పటికీ వారి సమస్యలు చర్చించి, సామరస్యంగా పరిష్కరించుండా నిరక్ష్యం చేస్తూ సమ్మె విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం దారుణమని, అణచివేత దోరణికి పాల్పడటం సరికాదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, యూనియన్లు పెట్టుకోవడం, సమస్యలపై సమ్మె చేయడం వారి




హక్కు అని స్పష్టం చేశారు. ఇప్పటికైన వారిని రెగ్యులరైజ్ చేసి, ఉద్యోగ భద్ర కల్పించాలని ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులకు నోచుకోని రైతు సేవా కార్యాలయం

## ...శిధిలావస్థలో భవన..పట్టించుకోని అధికారులు , ప్రజా ప్రతినిధులు

చండూరు,9మే, ప్రభాతవార్త:

రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులకు శిధిలావస్థకు చేరిన కార్యాలయంలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది, చండూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. గత 4సంవత్సరాలుగా ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకపోవడం విశేషం.కార్యాలయం లోపలి భాగం పూర్తిగా కుంగి పోయి పాములకు ఆవాసంగా మారింది. మెట్లు , బునాదికూడా పూర్తిగా పగుళ్లు పట్టాయి. అయినప్పటికీ అధికారులు బిక్కుబిక్కుమంటూ అక్కడినుండే తమ



విధులు నిర్వహిస్తున్నారు. మరమ్మత్తులు చేయాలని వ్యవసాయ అధికారులు పై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటకీ మరమ్మత్తులకు నోచుకోలేదు. ఇప్పటికైనా మరమ్మత్తులు చేపట్టాలని, లేదా నూతన నిర్మించాలని రైతులు కోరుతున్నారు. కాగా ఈ కార్యాల యం గతంలో వ్యవసాయ మార్కెట్‌లోకి పశువుల ఆసుపత్రిలో ఒక్క గదిలో కొనసాగేది, అక్కడ స్థలం సరపోవడంలేదని ఎంపిడివో కార్యాలయంలోనికి అప్పటి గృహనిర్మాణ శాఖ కార్యాలయంలోకి మార్చారు.

# ఘనంగా బి.ఎన్.రెడ్డి వర్ధంతి

**తిరుమలగిరి 09 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో ప్రగతినగర్ సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ దగ్గర సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి 15వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బి.ఎన్.రెడ్డి కూతురు రాజేశ్వరి దేవి మాట్లాడుతూ భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన మహానీయుడని కొనియాడారు. ఎస్సారెస్పీ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని కోరారు. భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపిగా అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధిగా ఉండి తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజల కోసం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సాగు తాగు నీరు అందించే దిశగా ప్రభుత్వంతో కొట్లాడి ఎస్సారెస్పీ కాలువ రావడానికి ముఖ్య కారణం భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ



నాయకులు, బి.ఎన్. అభిమానులు తాటికొండ సీతయ్య, ఎల్లంల యాదగిరి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, దాచేపల్లి వెంకన్న, పత్తేపురం యాదగిరి, కొండల్, పోరెళ్ల లక్ష్మయ్య, మల్లయ్య, సోమిరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, కొత్తగట్టు యాదగిరి, కొత్తగట్టు బుచ్చిబాబు, వెంకన్న, సైదులు, కడెం మల్లయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి 09 ప్రభాతవార్త**

అంధత్వ రహిత సమాజమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూర్య తండా గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవుని అవయవాల్లో కన్నుకు ప్రాధాన్యత ఉందని కళ్లు కనపడకపోతే ప్రపంచమే చూడలేమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి చూపులేని వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపారని అన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, సర్పంచ్ యాకునాయక్, ఎంపిటిసి నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, డాక్టర్లు మెడికల్ ఆఫీసర్ ఉదయ్, ప్రణవి, ఆప్తాలమిక్ ఆఫీసర్ నవిపాషా, పిహెచ్ఎస్ సైదమ్మ, ఏఎన్ఎంలు భారతి, శైలజ, హెల్త్ అసిస్టెంట్లు చారి, సోమయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ సంధ్యరాణి, ఆశాలు విమల, కమల, బుజ్జి,



సరిత, సునిత, కోకిల, రేణుక, అంగనివాడీ టీచర్ భారతి, వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌పై నుండి పడి బాలుడు మృతి

**వలిగొండ, ప్రభాతవార్త :**

ట్రాక్టర్‌పై నుండి బాలుడు మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. అదే గ్రామానికి చెందిన బుద్ధం చంద్రశేఖర్‌రెడ్డి బతుకుదెరువు నిమిత్తం మేడ్చల్ జిల్లా అతివేలు గ్రామం వెళ్లి జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయం పనుల నిమిత్తం 10 రోజుల క్రితం తమ పిల్లలతో కలిసి వచ్చారు. కాగా మంగళవారం ఉదయం తన ట్రాక్టర్‌పై బుద్ధం ప్రజ్వల్‌రెడ్డి, బుద్ధ విజ్వల్‌రెడ్డిల (9) క్రింద పడి తీవ్రగాయాలు కాగా వలిగొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. బాలుడి తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



# ఇంటర్ ద్వితీయ ఫలితాలలో బాలికలదే హవా ..

**వలిగొండ, ప్రభాతవార్త :**



ఇంటర్ మీడియట్ ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా బాలికలే సత్తా చాటారు. జిల్లాలో మొత్తం 12,647 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 7256 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 6623 మంది పరీక్షలు వ్రాయగా 4275 మంది ఉత్తీర్ణులయ్యారు. 6024 మంది బాలురు విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 2981 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వలిగొండ మండలంలో ఇంటర్ మొదటి సంవత్సరం 283 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 150 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 323 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మండల టాపర్‌గా మోడల్ స్కూల్ కాలేజ్ నిలిచింది.

# మరిన్ని పతకాలు సాధించాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**



ఇటీవల ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా మాస్టర్ గేమ్స్‌లో అథ్లెటిక్స్‌లో రెండు బంగారు, రెండు రజత పతకాలు సాధించిన భువనగిరి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్‌కుమార్‌ను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ తన కార్యాలయంలో అభినందించారు. త్వరలో దక్షిణ కొరియాలో మే 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న ఆసియా పసిఫిక్ మాస్టర్ గేమ్స్‌లో అథ్లెటిక్స్ 800ల మీటర్లు, 1500ల మీటర్ల పరుగులో పాల్గొనడానికి అర్హత సాధించిన అనిల్‌కుమార్‌ను కమిషనర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్‌చంద్ర, అదనపు డీసీపీ హనోక్‌జయకుమార్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మట్టి తొలగింపు

**తిరుమలగిరి 09 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీలోని 8వ వార్డులో డ్రైనేజీ కాలువలోని మట్టిని జెసిబితో మంగళవారం తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, కౌన్సిలర్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమస్థానంలో నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు





**తిరుమలగిరి 09 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. వేముల హేమలత ఇంటర్ సెకండియర్ ఎంపిసిలో 1000 మార్కులకు గాను 931, కోల పూజ ఎంపిసిలో 1000 గాను 919 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ఊడుకు ప్రవళిక సిఈసిలో 1000 గాను 783, కొమ్మనబోయిన ఉమా ఎంఈసిలో 1000 గాను 734 మార్కులు సాధించారు. వల్లా కళ్యాణి ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 గాను 452 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. మల్లెపాక సాయిశ్రీ బైపిసిలో 440 గాను 313 మార్కులు, సున్నపోజు నిహారిక సిఈసిలో 500 గాను 363 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించి మోడల్ స్కూల్‌కు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వేముల బాలరాజు అభినందించారు.

# డీఆర్‌డీఏ ఉపేందర్‌రెడ్డికి ఘనంగా ఆత్మీయ వీడుకోలు

**భువనగిరి, ప్రభాతవార్త ::**



బదిలీపై వెళ్తున్న మండడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జడ్పీసీఈవో కృష్ణారెడ్డి, ఇంచార్జ్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, టీఎన్‌జీవోఎస్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు జగన్, రెవెన్యూ సంఘం నుండి శ్యాంసుందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, డీఆర్‌డీఏలు, సెర్ప్ సిబ్బంది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన రాజునాయక్

యాచారం, మే 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పగిల్ల లక్ష్మమ్మ, యాదయ్య దంపతుల కుమార్తె మమత వివాహానికి మాజీ సర్పంచ్ రాజునాయక్ రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల వివాహం ఏ కుటుంబానికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రతి ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం మమత కుటుంబ సభ్యులు సహాయం చేసిన రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డి, పగిల్ల సత్తయ్య, పగిల్ల లక్ష్మణ్, పగిల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుండి 17 వరకు సీఎం కప్ క్రీడలు

యాచారం, మే 9 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు సీఎం కప్ క్రీడల కింద క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల స్థాయి అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, ఫుట్‌బాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16-36 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 12వ తేదీలోగా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## వివాహ కానుక అందజేసిన ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

యాచారం, మే 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని మ ంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన రమావత్ లలిత, దేవుజీల కుమార్తె స్వాతి వివాహం సందర్భంగా వారు ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్‌కు ఆహ్వానం అందజేయగా మంగళవారం ఎంపిటిసి దంపతులు స్వాతి వివాహం సందర్భంగా 100 కెజిల బియ్యం, పట్టు చీరను వారికి అందజేశారు. తాను స్వాతిని సోదరిగా భావించి అన్నలాగా బాధ్యత తీసుకుని వివాహ కానుకను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కదారి యాదయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పటాన్ అఖిల్‌ఖాన్, గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు రమావత్ రాధిక, కాంగ్రెస్ నాయకులు గ్యార భిక్షపతి, యాదయ్య, సపావత్ రమేష్, రమావత్ పంతు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. మే 9:



హాలియా మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన పారిశుధ్య కార్మికుడు ఏలేటి సైదులు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు, జింకల ప్రసాద్, నడ్డి బాలరాజుయాదవ్, పెరుమాళ్ల రాంబాబు, పెరుమాళ్ల శేఖర్, సైదయ్య, వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యులు కూతాటి కృష్ణ మృతి బాధాకరం:

యాచారం, మే 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ మాజీ వార్డు సభ్యులు కూతాటి కృష్ణ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉప సర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డిలు మంగళవారం కృష్ణ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా రైతుబీమా పరిహారం అందేలా చూడాలని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



వార్డు సభ్యులు తెలుగుమళ్ల ప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండాపురం శ్రీశైలం, నిట్టి బీరప్ప, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు యంజాల చంద్రకాంత్, జాపాల శ్రీనివాస్, మూలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

యాచారం, మే 9 ప్రభాతవార్త

దళితబంధు పథకంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు యాచారం మండల కేంద్రంలో సిద్దాపురం శ్రీకాంత్, మూలి మహేష్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం ఆరవ రోజుకు చేరింది. ఈ దీక్షలకు రంగారెడ్డి జిల్లా కోకన్వీనర్ పోతుగంటి కృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ జాతీయ సంపదను దుర్వినియోగపరుస్తూ అవినీతికి పాల్పడుతున్న ప్రజాప్రతినిధులను ఎట్టి పరిస్థితుల్లో క్షమించకుండా వారిపై దేశద్రోహ చట్టం కింద కేసు పెట్టి జైలులో బంధించాలన్నారు. దేశ ప్రజల శ్రమను దోచుకుంటూ కోట్ల అవినీతికి పాల్పడుతూ ప్రజల ఓట్లను కొల్లగొట్టే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను వచ్చే ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ ఉద్యమనేత కొంగరి లింగం దీక్షకు తన మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంద లింగం, కందికంటి



ఆనంద్, మస్కు మహేందర్, బోడ కృష్ణ, ఎండి సలీం, కంబాలపల్లి సోమయ్య, కందుకూరి నాగరాజు, జైతారం వినోద్, కందికంటి అజయ్, ముచ్చర్ల నందు, కందుకూరి సాయిరాం, యంజాల తిరుమల్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గొల్లపల్లి లలిత జంగయ్యగౌడ్, మహ్మద్ పాషా, మస్కు మహేందర్, ఎలిమినేటి ఆనంద్, రజక సంఘం అధ్యక్షులు దశరథ, మస్కు యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. మే 9:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట 1వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ధనిక కులమతాల తేడా లేకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం రాష్ట్రానికే కాదు భారతదేశానికి గొప్ప నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరకే ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, చాపల సైదులు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, అక్బర్, అంజాద్ఖాన్, సంపత్, నల్లబోతు వెంకటయ్య, కుషిల్, శ్రీరాములు, ప్రవీణ్, పిట్టల శ్రీను, హాలియా



పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, ఏఎన్ఎమ్ పూలకేశ, అంగన్‌వాడీ టీచర్ ఫర్హానబేగం, ఆశాల వహీదాబేగం, లింగమ్మ, స్వప్న, శ్రీవాణి, రామేశ్వరి, భాగ్యలక్ష్మి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలి

హాలియా, ప్రభాతవార్త. మే 9:



భారత రాజ్యాంగం గ్రంథాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) అనుముల మండల ప్రచార నాయకులు మామిడి రవి మహారాజ్, తలారి శంకర్ మహారాజ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటింటికి ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వాలు స్పందించని యెడల ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా ఎంపీడీవోని కలిసి ధర్మ సమాజ్ పార్టీ గురించి తెలియజేసి కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న జెపిఎస్, వోపిఎస్‌లకు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్‌పీ నాయకులు రాము మహారాజ్, గోవర్ధన్, బాలకోటి, కొండేటి శివ, కోటేష్, సుభాష్, పృద్వీ, శేఖర్, గణేష్, శంకర్, రవి, శంకర్, శేఖర్, మహేందర్, మధు, లింగయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరికలు

అర్వపల్లి 09 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, వెంకన్న, తిరుమలేష్, నరేష్, రాజు, లింగరాజు, వీరయ్య, సందీప్, సురేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నారబోయిన వెంకన్న, వార్డు సభ్యుడు లక్ష్మికాంత్, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు వినోద్, బోడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సరస్వతీ విద్యార్థుల ప్రతిభ

*రాజాపేట ప్రభాతవార్త:*

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదలైన 2022-23 విద్యాసంవత్సరం ఇంటర్ ఫలితాల్లో రాజాపేటకు చెందిన శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు చెబుతతూ కళాశాల చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ముందు వరుసలో నిలిచారన్నారు. సెకండ్ ఇయర్ బైపిసిలో సోమసాని సాత్విక 984, ఎంపీసీలో నర్మెట అమూల్య 978, సీఈసీలో ముక్కెర సుప్రియ 968, ఫస్ట్ ఇయర్ ఎంపిసి గర్దాస్ సాయి దీపక్ 454, బైపిసి జి.శ్రావణి 411 మార్కులు సాధించారని, రాష్ట్రా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, అధ్యాపకులు నగేష్, కరుణాకర్, శ్రీను, అనిల్, లావణ్య, ప్రశాంత్, రవి, పాండు, కృష్ణ, రాజు, పునరాజ్ సింగ్, సందిలా రాజు, శ్రవణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.







# 5వ రోజుకు చేరిన సమ్మె

*గుండాల ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఐదవ రోజు కొనసాగింది. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఐదవ రోజు కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి, జీవో 51 రద్దు పరుస్తూ మల్టీపర్పస్ విధానాన్ని తీసివేయాలని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపజేయాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే 10 లక్షలు ఎక్స్ గ్రేసియా అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం వంట వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యమగాని గోపాల్, నరసింహ చారి, గిరిబాబు, పరశురాములు, శేఖర్, రామకృష్ణ, మల్లయ్య, యాదయ్య, అనిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి బిసి గురుకుల విద్యార్థుల ప్రభంజనం

*నాగార్జునసాగర్, మే09, ప్రభాతవార్త:*









నాగార్జున సాగర్ ఎంజెపి గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ర్యాంకులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో డి. రేవంత్ 460/470, బైపిసిలో ఆర్.రాంబాబు 408/440, ఎంఈసిలో జి. నవీన్ 443/500, సీఈసిలో ఎం.అన్వేష్ 459/500 మార్కులతో మొదటి గ్రేడ్ సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో ఎం.అజయ్ 985/1000, బైపిసిలో టి.వంశీ 977/1000, ఎంఈసిలో ఆశీష్ 967/1000, సీఈసిలో మహేష్ 956/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని కాలేజి ప్రిన్సిపల్ రజనీకాంత్ తెలిపారు. మొత్తం ఫలితాల్లో ప్రథమ సంవత్సరం 95.17శాతం కాగా ద్వితీయ సంవత్సరం 97శాతంగా ఫలితాలు విద్యార్థులు సాధించాలన్నారు. మొదటి గ్రేడ్‌ను సాధించిన విద్యార్థులకు అధ్యాపకులు అభినందించారు.

# దీక్ష కొనసాగిస్తున్న జేఏసీ

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు మంగళవారం 273వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లురి చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బండరీ రాజు, కటకం నగేష్, మల్ల మహేష్, గంగ శివ, అదెపు భాస్కర్, వడ్లకొండ రమేష్, ఎలగందుల శ్రీనివాస్, సిస శ్రీపతి, కటకం ప్రశాంత్, కటకం గణేష్, కటకం శివ, బల్ల నరహరి, గణపురం నర్సింహులు, లెల్లెపాటి పాపిరెడ్డి, గట్టు సుదర్శన్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల( జేఏసీ ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## విఓఏల గ్రామ జూనియర్ కార్యదర్శుల జీతాలు పెంచకపోతే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం

*నకిరేకల్, మే 09, ప్రభాతవార్త:*



ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రానికి కీర్తి తెచ్చి పెట్టిన పొదుపు గ్రూపులను ఏర్పాటు చేయడంలో విఓఏలు కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో గ్రామ వ్యవసాయ కార్మికుల కంటే కూడా ఘోరంగా రోజుకు రూ. 130 చొప్పున కేవలం రూ. 3,900లు మాత్రమే జీతాలు ఇస్తున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యకలాపాలను అన్నింటిని విఓఏలకే చెబుతూ,బండెడు కష్టంతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. సెర్ప్ ఉద్యోగులకు జీతాలు పెంచి అందులో భాగస్తులైన విఓఏలకు జీతాలు పెంచకుండా మొండికేస్తున్న కేసిఆర్‌ను గద్దె దించేందుకు సిద్దం కావాలని ప్రజాపోరాట సమితి (పిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పిలుపునిచ్చారు. కేతేపల్లి కట్టంగూర్ మండలాల్లో సమ్మె చేస్తున్న విఓఏల శిబిరాలను సందర్శించి మాట్లాడారు. ఆయనతో పాటు పిఆర్‌పిఎస్ నాయకులు దుర్గం జలంధర్, కొండగూడూరు సత్యనారాయణచారి, ఈదిగాని కుమార్, కేతేపల్లి అధ్యక్షురాలు కప్పల సుమీల, కట్టంగూర్ అద్యక్షురాలు పోడిచేటి సులోచన, బీమపాక సత్యనారాయణ, ఇంద్రకంటి సాయి, ఎర్ర శెలజ, శిరీష, విజయ, పోకల రామసుశీల పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో గౌతమి సంచలన ఫలితాలు

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*









తెలంగాణ ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో నల్లగొండ గౌతమి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్ర స్థాయిలో సంచలన ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంగా కళాశాలకు చెందిన ఎం. అక్షిత 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో నిషాత్ ఫాతిమా 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో షేక్ అఫ్రీన్ 470 మార్కులకు గాను 467 మార్కులు, ఎండి అబ్దుల్ రెహమాన్ 467 మార్కులు, బద్దం సాయిశ్రీ 466 మార్కులు, గజ్జల పూజిత 466 మార్కులు, గోలి శ్రీవర్షిణి 466 మార్కులు, వడ్డి పూజిత 466 మార్కులు, మనుపాటి మణిదీప్ 466 మార్కులు, జెల్ల చందు 466 మార్కులు, బైపిసి విభాగంలో షెహనా ఆలీఖాన్ 435 మార్కులతో అత్యధిక గ్రేడ్‌లు సాధించి మొదటి స్థానంలో మా విద్యా సంస్థ నిలిచిందని కళాశాల యాజమాన్యం తెలిపారు. కళాశాలలో నిరంతర ం నిర్వహించిన పరీక్షలు, అధ్యాపకుల శిక్షణ వలన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఇట్టి ఫలితాలు సాధించిన విద్యార్థులకు తోడ్పడిన అధ్యాపకులకు గౌతమి విద్యా సంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్టా వెంకటరమణరెడ్డిలు అభినందించారు.

# బైక్ ప్రమాదంలో ఒకరు మృతి

*నాగార్జునసాగర్, మే09, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో 09.05.2023న అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో పైలాన్‌కు చెందిన బాలప్రశాంత్, సన్ని రైట్‌బ్యాంక్‌కు చెందిన గుంటి ప్రతాప్ 30 లేట్ దావీదురాజు కుమారుడు ఇద్దరు బైక్ నెం. ఏపి39ఈఆర్5113 పైలాన్ కాలనీ నుండి హిల్‌కాలనీ వెళుతుండగా బైక్ నడుపుతున్న సన్నీ బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ హిల్ కాలనీ లాంచ్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రక్కన కంప చెట్టలోకి దూసుకొని వెళ్లి కింద పడిపోగ వెనుక కూర్చున్న దావీదు కుమారుడు గుంటి ప్రతాప్ రాజు కింద పడిపోగ తలకు బలమైన గాయం రక్తస్రావం అయ్యి అతను అక్కడిక్కడే మరణించాడు. బైక్ నడుపుతున్న సన్నీకి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించనైనది. మృతుడి తల్లి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

# గీతాంజలికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*





గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి విజయఢంకా మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఇందు 992, లిఖితరెడ్డి 987, రాజేశ్వరి 986, శివకృష్ణ 986, చందురెడ్డి 986, అంజలి 983, చరణ్‌తేజ 983, బైపిసిలో శ్రావణి 980 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో నిఖిల్ 466, సౌమ్య 464, లిఖిత 464, శ్రావణి 464, బైపిసి విభాగంలో సిహెచ్. చంద్రిక 436, పూజిత 433 ఉత్తమ మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, డైరెక్టర్లు విమోచనరెడ్డి, రాజేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్‌కు రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంకు

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*





ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఇంటర్ ది ్వతీయ సంవత్సరం బైపిసి విభాగంలో అరవింద్‌కు 1000 మార్కులకు గాను 990 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఎంపిసి విభాగంలో జి. సిరిని 987 మార్కులు సాధించింది. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో వైశాలి 470 మార్కులకు గాను యోగేష్ 465, అక్షిత 464 మార్కులు సాధించి సత్తా చాటారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ నాగిరెడ్డి, కమలాకర్, సతీష్‌రెడ్డి, ఏఓ సరితారెడ్డితో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా
## స్టేట్‌లో జిల్లాకు ఫస్టియర్‌లో 13, సెకండియర్‌లో 12వ ర్యాంకులు

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో నల్లగొండ జిల్లా ఫస్టియర్ ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో 13వ స్థానం, సెకండియర్‌లో 64 శాతం ఉత్తీర్ణతతో 12వ స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలకు మొత్తం 29,654 మంది విద్యార్థులు హాజరు కాగా 17,564 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 1215 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఫస్టియర్‌లో బాలికలు 60 శాతం ఉత్తీ_ర్ణత సాధించగా బాలురు 48 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాలికలు 66 శాతం, బాలురు 56 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది ప్రథమ సంవత్సరంలో రాష్ట్రంలో జిల్లా 6వ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 64 శాతం ఉత్తీ_ర్ణతతో 6వ స్థానంలో 6వ స్థానంలో నిలిచింది.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

*నిడమనూరు, మే 9 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిడమనూరు, మాడ్గులపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 114 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ రూ. 11,413,224 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం పేద ప్రజలకు ఎంతగానో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చేకూరి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, తహసీల్దార్ ప్రమీల, రైతు సంఘం అధ్యక్షుడు బైరెడ్డి



సత్యనారాయణరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, పెద్దమాము యాదయ్య, నన్నెబోయిన సత్యనారాయణ, బొల్లం రవి, లకుమాల మధుబాబు, సర్పంచ్‌లు జంగిలి రాములు, కేశ శంకర్, గుడిసె శంకర్, కొండా జానయ్య, పిల్లి రమేష్, అర్వ స్వాతి అశోక్, చింతరెడ్డి మహేశ్వరి, యాదగిరిరెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

*కొండమల్లేపల్లి, మే 9 ప్రభాతవార్త*



యువత క్రీడారంగంలో రాణించాలని ఎంపిపి దూదిపాల రేఖ, చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్‌లో ఎంపిఎల్ తెలంతాణ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీంవారు ట్రోఫీని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత విద్యతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యం సాధించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కోల్‌ముంతల్‌పహాడ్ సర్పంచ్ రమావత్ రవినాయక్, ఎంపిటిసిలు రమావత్ రాణీరాజునాయక్, రమావత్ జగన్ నాయక్, జాగటి సుమలత భాస్కర్, ఎండి ఖదీర్, సిప నాయక్, నాగేంద్ర, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

*కొండమల్లేపల్లి, మే 9 ప్రభాతవార్త*

మంగళవారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మండలంలోని వివిధ కళాశాలల విద్యార్థులు డివిజన్ స్థాయిలో అధిక మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఎస్‌టి గురుకుల కళాశాలలో చదివిన ఎం.శ్వేత ఎంపిసి విభాగంలో 979 మార్కులు, బి.సంధ్య 972 మార్కులు, డి.నికిత 941, ఆర్.శిరీష 919, శ్రీకాంతి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆమనగంటి తేజస్వి ఎంపిసి విభాగంలో 983, వి.శివాని బైపిసిలో 952, ఆర్.శ్రీలత 949, ఎం.అంజాదారి 934, పోలె ప్రవీణ్ సిఈసిలో 921 మార్కులు సాధించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అభినందించారు.

## బెదిరింపులు మానుకొని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం చర్చలకు పిలవాలి

*గుండాల ప్రభాతవార్త:*

గత 11 రోజులుగా శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్/ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులు మానుకొని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి



వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారు. నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొబేషన్ కాలం ఏప్రిల్ 2022 నాటికి పూర్తయ్యింది. అయినా మరొక్క సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 26 తీసుకొచ్చింది. ఈ గడువు పూర్తయినప్పటికి రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరం అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం వల్ల జాతీయ స్థాయిలో 79 అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో ఇంతటి ప్రాధాన్యత కలిగిన వీరి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గత 11 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేయానలి సిపిఎం గుండాల మండల కమిటీ పక్షనా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

*చండూరు,9మే, ప్రభాతవార్త:*

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నల్పరాజు రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో మాదగోని



నరసింహ భవనంలో జరిగిన సిపిఐ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మార్కెట్కువచ్చిన వరిధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం వరి ధాన్యాన్ని బేషరతుగా ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శులు

# సాధారణ విద్యార్థులతో నీలగిరి ప్రభంజనం

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*





ఇంటర్ ఫలితాలలో అతి సాధారణ గ్రామీణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన నీలగిరి కళాశాలను జిల్లాలో అగ్రభాగాన నిలిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ 2022-23 విద్యా సంవత్సరంలో ఫలితాలతో నీలగిరి జూనియర్ కళాశ్యాల విద్యార్థులు విజయ పతాకం ఎగురవేశారు. ది ్వతీయ సంవత్సరం ఫలితాల్లో మా విద్యార్థులు వైష్ణవి ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 981 మార్కులో రాష్ట్ర స్థాయి ర్యాంకును, జె. వెన్నెల బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 976 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకులతో పాటు 36 మంది 900 మార్కులకు పైగా సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మానస ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 456 మార్కులు, ఆర్. మమత బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 416 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకులతో పాటు 23 మంది విద్యార్థులు 400కు పైగా ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి ప్రభంజనం

*నల్లగొండ టౌన్, మే 9 ప్రభాతవార్త*















ఇంటర్ ఫలితాల్లో ప్రగతి జూనియర్ కళాశాల అత్యంత మార్కులతో ప్రభంజనం సృష్టించింది. మంగళవారం ప్రకటించిన ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిటిసి విభాగంలో 1000 మార్కులకు గాను వి. సిరి 990 మార్కులు, యు. గౌతమి 989, ప్రణతి 989, బి. చరిత 988, కె.శ్రీవల్లి 988, వి. ప్రగతి 988, వి. సౌజన్య 988 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో బి. శ్రీశైల 990 మార్కులు, కె. జ్యోతిర్మయి 990, దూపంత్‌కుమార్ 990, సిహెచ్. వేద 989, బి. హేమలత 998, కె. నాగలక్ష్మి 988 మార్కులు సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఆర్. మౌనిక 467, పి. పూజశ్రీ 466, సంగీత 465, వైష్ణవి 465, రమ్యశ్రీ 465, శ్రీజ 465, హర్షిత 465, సిరిశ్రీ 465, మీనాక్షి 465, వెన్నెల 465, పూజ 465ల వరుసగా 460కు పైగా మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను చందనదుర్గ 434, విష్ణుకుమార్, అనురాధ 432, సుష్మిత 431, అశ్రిత 430, వైష్ణవి 430 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులందరికీ కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేందర్‌బాబు, శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, ఫ్రైల్ల శేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

*నిడమనూరు, మే 9 ప్రభాతవార్త*

నిడమనూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో కొప్పెర రమ్య 960, గాదె అంజలి 940, వై. మనుష 939, కె. ఇందు 938, నీరటి శిరీష 930, బెజవాడ రమ్యశ్రీ 918 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో యాతం యామిని 932, కాట్నం శ్రీవల్లి 931, బొజ్జనబోయిన పావని 928, శివ 915, విజయలక్ష్మి 908, సోమగాని జ్యోష్న 902 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంఈసీ విభాగంలో నర్సింగ్ అఖిల 887, గన్నెపాక పల్లవి 854 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో పాశం జాన్సీ 406 మార్కులు సాధించింది.

## రాష్ట్ర జిల్లా స్థాయి ర్యాంకులతో ప్రతిభ చాటిన ఆదర్శ కళాశాల విద్యార్థులు

*నాగారం 09 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నాగారం మండలంలోని పసునూరు మోడల్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లాస్థాయిలలో అత్యున్నత ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో నిమ్మగోటి సాయికృష్ణ 470కి 464 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. బైపిసి విభాగంలో గుండాల రాహుల్ 409, కొమ్ము మనీషా 401 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో కొమ్ము లిమన్ 1000 మార్కులకు గాను 977, కేశగాని హారిక 967, బానోతు స్నేహలత 967 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో కాలంచెర్ల సంధ్య 1000 మార్కులకు గాను 970, పందిరి సుష్మిత 964, చెవిటి మహేశ్వరి 925, సిఈసి విభాగంలో ఎం.సౌజన్య 803 ఫలితాల పట్ల ప్రిన్సిపాల్ కుంట రమేష్‌కుమార్ మరియు ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్

*నూతనకల్ 09 ప్రభాతవార్త*

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన




నాగార్జున స్కూల్ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ శుభాకాంక్షలు తెలియపరచడంతో పాటు విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతిలో అత్యుత్తమ ర్యాంకలు సాధించినట్లే ఈ సంవత్సరం ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడంతో పాటు ముందు రాబోయే పరీక్షల్లో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను ఆకుల వైష్ణవి 465, ఆకుల మధుశ్రీ 464, చామకూరి దీక్షిత 464, కొలిచెల్మ సాయిసిద్దార్థ 463, దరిపెల్లి ఇందుమతి 461, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను పులుసు ఉదయశ్రీ 984 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు వారు తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బందితో పాటు సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరిగౌడ్, రమేష్, సందీప్, యశ్వంత్, సాయిరాం, వీరన్న, రాజేశ్వరి, శ్రీలత, మాధవి, ప్రియాంక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి గురుకుల విద్యార్థి విష్ణుప్రియకు 980 మార్కులు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విష్ణుప్రియ రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి తాటిపల్లి గురుకులానికే పేరు తెచ్చింది. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం అర్పపల్లికి చెందిన పాలడుగు విష్ణుప్రియ ఇంటర్ ఫలితాల్లో మల్యాల మండలం తాటిపల్లి గురుకులంలో బైపిసి చదివి 986 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించింది. రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడం పట్ల విష్ణుప్రియ పేరెంట్స్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## గాస్య నాయక్ మృతి బాధాకరం

*దేవరకొండ, 9మే,ప్రభాతవార్త:?*



దేవరకొండ మండలం జెత్య తండాకు చెందిన రమావత్ ధరమ్ సింగ్ తండ్రి రమావత్ గాస్యనాయక్ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మృతుడి నివాసంవద్ద ఆయన గాస్యనాయక్ మృత దేహానికి ?పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బంజారా సంఘం అధ్యక్షుడు కేతావత్ లక్ష్మణ్‌నాయక్; ఎంపిటిసి రమావత్ నర్సింహ, రమావత్ కిష్టు నాయక్, రమావత్ కొండల్, శంకర్‌నాయక్, తులచ్య నాయక్, సిత్య నాయక్ , తదితరులు పాల్గొన్నారు. ?

## సిఎం అభ్యర్థిగా ప్రకటించిన మాయావతికి ధన్యవాదాలు

*దేవరకొండ, 9మే,ప్రభాతవార్త:*



తెలంగాణలో బిఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే సిఎం అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ప్రకటించిన ఆ పార్టీ అధినేత్రి మాయావతికి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల హైద్రాబాద్ సరూర్ నగర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ భరోసా సభకు ముఖ్య అతిధిగా హాజరైన మాయావతి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకరమని అన్నారు. ఆయన నాయకత్వంలో బిఎస్పీ పార్టీకి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ ఎమ్మెల్యేలు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైందికాదని అన్నారు. అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇమ్రాన్, కోశాధికారి మత్తంగి జాను, అలీ, సందీప్, తదితరులుపాల్గొన్నారు.

## నేటినుండి దేవతామూర్తుల పున:ప్రతిష్టాపన



*త్రిపురారం,9మే, ప్రభాతవార్త:*

త్రిపురారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి రేణుకా అమ్మవార్ల పున: ధ్వజ, విగ్రహ, యంత్ర ప్రతిష్టాపన మహోత్సవాలు ఈ నెల 10వ తేదీనుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటి సభ్యులు తెలిపారు. మంగళవారం అందుకు సంబందించిన ఏర్పాట్ల గురించి వివరిస్తూ టిటిడి వేదపండితులు, శైవ ఆగమ శాస్త్ర ప్రవీణ బ్రహ్మశ్రీ అల్లవరపు యాగ్నిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు దాతల సహకారంతో నూతన ధ్వజస్థం ఏర్పాటు అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## హిందూ మనోభావాలను దెబ్బతీసే రాజకీయపార్టీలకు సమాధి

*చింతపల్లి,9మే, ప్రభాతవార్త:*

హిందూ మనోభావాలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్న రాజకీయ పార్టీలకు సమాధి కట్టడం ఖాయం అని విహెచ్‌పి, బజరంగ్‌ధళ్



నాయకులు అన్నారు. మంగళవారం చింతపల్లి చౌం ౕస్తాలో హనుమాన్ చాలీసా పఠనం గావించారు. హిందూ మనోభావాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ ,ఏ ఇతర పార్టీలను హిందూవులంతా సంఘటితమై ఆయా పార్టీలను భహిష్కరిస్తామని హెచ్చరించారు. కర్ణాటక ఎన్నికల మేనిఫెస్టోలో బజరంగ్ ధళ్‌పై నిషేధం విధిస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని ,ఈ నెల 10న కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఒక రోజు ముందగానే దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పటించి , కాంగ్రెస్ నేతలకు సద్బుద్ధి కలగాలని వేడుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల బజరంగ్ దళ్ కన్వీనర్ సోమరాజు ప్రదీప్, కడారి సతీష్, కంచుకట్ల వినోద్, బోలసాని సత్యనారాయణ, కొప్పుల మహేష్, కొప్పుల నరేష్, యాచారపు ఆంజనేయులు, చంద్రశేఖర్, రామకృష్ణ, ముచ్చర్ల సాయి, చెనమోని రాములు, కుకుడపు రామకృష్ణ, సముద్రాల నరేష్, వెన్నం శేఖర్, శివకుమార్ , కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మోర వెంకటరమణ, గోదుగు శ్రీను, కుందేళ్ల చెన్నయన, సిద్దగోని సతీష్, దన్‌రాజ్, మహేందర్, హిందూ అనుబంధ సంస్థలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



పేదల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 38వ వార్డుకు చెందిన గట్ల రాజేష్‌కి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల విలువగల చెక్కును లబ్దిదారునికి ఇంటివద్దకి వెళ్లి స్వయంగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే. అనంతరం ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 10 వేల మందికి పైగా సిఎం సహాయనిధి ద్వారా లబ్దిపొందారని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి ఆంధ్రకే పరిమితం అయ్యేవనీ, రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్య మంత్రి నిరుపేదలకు సిఎం సహయ నిధి అవకాశం కల్పిం చారని అన్నారు. సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిడ్ని వ్యాధి గ్రస్తుల కోసం 103 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారిందన్నారు. గతంలో 30 మంది వైద్యులు ఉంటే నేడు 150 మంది వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కంటి వెలుగు గొప్ప కార్యక్రమం అని దేశంలో చాలా మంది ముఖ్యమంత్రులు అభినందించారని ,అందత్వం లేని తెలంగాణ కెసిఆర్ లక్ష్యమని ఇప్పటి వరకు రూ.1.30 కోట్ల మందికి కంటి పరీక్షలు చేశారని ఇంతపెద్ద మొత్తంలో వైద్య పరీక్షలు ప్రపంచం లోనే తొలిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ దాసరి లావణ్యప్రవీణ్, బొడ్లా జగదీష్, గట్ల రమేష్, గట్ల శ్రీనివాస్, రాపర్తి వినోద్, భూషణం, గణేష్, జానకి రాము, భూమయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో 97 శాతం ఉత్తీర్ణత

నడిగూడెం, మే 9 ప్రభాతవార్త

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 39 మంది విద్యార్థులకు గాను 37 మంది ఉత్తీర్ణులైనట్లు 95 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. బైపిసిలో 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణతులై 100 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 38 మంది విద్యార్థులకు గాను 32 మంది ఉత్తీర్ణులై 84 శాతం ఫలితాలు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో 41 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 78 శాతం ఫలితాలు సాధించారన్నారు.






మొత్తం గా ఇంటర్మీ డియెట్ ద్వితీయ సంవత్సంలో 97.3 శాతం, ప్రథమ సంవత్సరంలో 81 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విద్యార్థిని కె. శివాని 969 మార్కులు, బైపిసి విద్యార్థిని వి. రాధిక 967 మార్కులతో టాపర్‌లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ఎం. లావణ్య 468 మార్కులు, బి. అక్షయ బైపిసిలో 408 మార్కులతో టాపర్లుగా నిలిచారు. అదే విధంగా మరికొంత మంది విద్యార్థులు అధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 38 శాతం, ఒకేషనల్ కోర్సుల్లో 49 శాతం, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 62 శాతం, ఒకేషనల్ విభాగంలో 85 శాతం ఫలితాలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ మన్నె సోమయ్య తెలిపారు. మొత్తంగా ప్రథమ సంవత్సరంలో 38 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

త్రిపురారం,9మే, ప్రభాతవార్త:

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన కంలకొండ రవి(35) అనే యువకుడు మంగళవారం ఉదయం ఆకస్మికంగా చాతిలో నొప్పితో అస్వస్థకు గురి కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. అందరితో కలివిడిగా స్నేహ బంధాలు గల రవి మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. గత 5నెలల క్రితం ప్రభుత్వ చిరు ఉద్యోగి అయిన మృతుడి తండ్రి అనారోగ్యంతో మరణించడంతో కారుణ్య నియామకంతో ఉద్యోగాన్ని పొంది కుటుంబానికి పెద్దదిక్కుగా , అండగా ఉంటాడనుకున్న తరుణంలో నెలల వ్యవధిలోనే ఇంటికి పెద్ద కుమారుడిని కోల్పోయిన తల్లి ,కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. చిన్న వయసులోనే తన మంచితనంతో పలువురి మనసులో స్థానం సంపాదించుకున్న రవి ఇక లేడన్న నిజాన్ని



జీర్ణించుకోలేక అంతిమ యాత్రలో పాల్గొన్న పలువురు కన్నీటిపర్యంతం అయ్యారు.

**పలువురి పరామర్శ:**

కలకొండ రవి అకాల మరణంతో ఆయన కుటుంబాన్ని నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనవంతు బాస్కర్‌నాయక్, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. వారి వెంట నాయకులు రాయనబోయిన వెంకన్నయాదవ్, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, కలకొండ బ్రహ్మం,గద్దల సైదయ్య, మస్రియా నాయక్, తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి

మునగాల, మే 9 ప్రభాతవార్త

వేసవిలో మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశాన్ని సందర్శించి ఆయన కూలీలతో మాట్లాడారు. చట్టప్రకారం వారం రోజులకు వేతనాలు చెల్లించాల్సిన ఉన్నప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. ఉపాధి హామీ చట్టంలో మంచి నీటి సౌకర్యం, టెంటు, గడ్డపార, పార సౌకర్యాలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడడంతో ఎక్కువ గంటలు పనిచేయించడం వలన కూలీలు అనారోగ్యానికి గురై పని ప్రదేశంలో సొమ్మసిల్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వం ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న, ఉపాధి మేట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల పరిశీలన

మునగాల, మే 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గురప్ప వాగుపై నిర్మిస్తున్న నిర్మాణ పనులను మంగళవారం మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేయించాలని ఆర్‌అండ్‌బి డీఈ పవన్‌కుమార్‌కు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నర్సయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, బిఆర్‌ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడు కోట వెంకన్న పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా కబడ్డి అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ కబడ్డి శిక్షణ

కోదాడ రూరల్, మే 9 ప్రభాతవార్త



స్థానిక కెఆర్‌ఆర్ కళాశాల క్రీడా మైదానంలో ఖేలో కబడ్డి ఆధ్వర్యంలో బాల బాలికలకు ఉచిత కబడ్డి శిక్షణ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల 7 గంటల వరకు ఇస్తున్నట్లు జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కారదర్శి నామా నర్సింహారావు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ క్యాంపులో ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసి ఖేలో ఇండియా అకాడమీకి తీసుకుంటారని, అర్హత గల క్రీడాకారులు 12 నుండి 20 సంవత్సరాలలోపు ఉండి ఒరిజినల్ ఆధార్ కార్డు, పాస్‌ఫోటో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 9912381165 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 9 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంత రావు, దాతలు పైడిమర్రి రామారావు, శారద, దశరథ, మల్లేశ్వరి, నరసింహరావు, రజని, పగిళ్ల రోశయ్య, సూరమ్మ, నరేష్, లావణ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న స్మశాన వాటిక నిర్మాణ పనులు

మర్రిగూడ, మే 9 ప్రభాతవార్త



మర్రిగూడ మండల కేంద్రంలోని స్మశానవాటిక నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సర్వే నెంబర్ 161లో నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈ నెల 4న జడ్పీ సీఈవో నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. నాటి నుండి నిర్మాణ పనులను మర్రిగూడ ఉపసర్పంచ్ గొర్రె అలివేలు నర్సింహయాదవ్ దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అదే విధంగా సంబంధిత అధికారుల కోరిక మేరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ. 12.50 లక్షలతో నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు ఉపసర్పంచ్ విలేకరులతో తెలిపారు. అందు కోసం సంబంధిత అధికారులు, గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎడిఎ యల్లయ్య

మర్రిగూడ, మే 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎడిఎ యల్లయ్య మంగళవారం పరిశీలించారు. కేంద్రంలోని 25 వేల టన్నుల వరి ధాన్యం నిలువలను పూర్తి స్థాయిలో రైతులకు లాభం చేకూర్చే విధంగా సంబంధిత అధికారులు, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపిడివో వెంకటేశ్వరరావు, ఇంచార్జి తహసీల్దార్ తారకరామన్, చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, సెక్రటరీ శ్రీనివాస్, ఏవో స్పందన, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కొండమల్లేపల్లి, మే 9 ప్రభాతవార్త

సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని పల్లెలన్నీ ప్రగతివైపే పయనిస్తున్నాయని, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా ఆదర్శంగా మారిందని దేవరకొండ ఎంఎల్ఏ రమావత్‌రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మన ఊరు-మన ప్రభుత్వ పథకాలలో భాగంగా మండలంలోని గుమ్మడవెల్లి, దేవరోనితండా గ్రామాలలో రూ.62.60లక్షల అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి గత



ఎనిమిదేళ్ల కాలంలో ఆయా గ్రామ పంచాయితీలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కరపత్రాల ద్వారా గుమ్మడివెల్లి గ్రామంలో పంచాయితీకి రూ.33కోట్లు, దేవరోనితండా పంచాయితీకి రూ.6కోట్లు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో జరగతి అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో నిరంతరం జరుగుతున్నాయని అన్నారు. ఆవాసాలను, తండాలను గ్రామపంచాయితీలుగా మార్చి గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు మా కెసిఆర్ అన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించి పట్టాలను అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించేందుకు రూ.20లక్షలు ఆర్థిక



సహాయాన్ని అందించిన మహనీయుడు కెసిఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పల్లెకు రవాణా ప్రతి పల్లెలు సిసి రోడ్డు, ఇంటింటికి తాగునీటి సరపరా, చెరువులను సుందరీకరణ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మనంచేసే ప్రతి ధర్మ యుద్ధం లాంటిదని, దీంతో మనం తప్పకుండా విజయం సాధిస్తామని స్పష్టం చేశారు. ప్రతి పక్షాల మాటలు నమ్మవద్దని గతంలో రాష్ట్రం ఎలా ఉంది ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉంది అని ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ బాలరాజారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, వడ్త్యా బలారం నాయక్, పేట రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల యూత్ అధ్యక్షుడు తులసీరాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు మారం రవీందర్‌రెడ్డి, నేనావత్ రాంబాబు నాయక్; రమావత్‌రాములు నాయక్, రమావత్ బీంసింగ్ నాయక్, రమావత్ రూప్లా నాయక్, పంగ లాలయ్య, రమావత్ గోవింద్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ, 9మే,ప్రభాతవార్త:



కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండాలో కంటివెలుగు కార్యక్రమానఇ్న ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా , ప్రభుత్వం భౌతికంగా చూపుకోల్పోయిన వారికి తిరిగి చైపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అన్నారు.కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న లక్షలాదిమందిని చైతన్య పరచి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచననుండి పుట్టినదే ఈ కార్యక్రమం అని ,ఈ కార్యక్రమం ప్రపంచంలోనే ఎక్కడా లేదని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్, ఎంపిడివో శర్మ, ఎంపిటిసి కొర్ర గౌతమిరాంసింగ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బావోజి ,బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహణ

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు

## హాజరు కానున్న 9547 మంది విద్యార్థులు

## ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

నడిగూడెం, మే 9 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిభా పూలే బిసి గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 10న ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 6, 7, 8 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 9547 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. సూర్యాపేట జిల్లాలోని 12 కేంద్రాలలో 2515 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. నల్లగొండ జిల్లాలోని 23 కేంద్రాల్లో 5457 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పరీక్షా కేంద్రాల్లో 1575 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునా న్నరు. ఈ మేరకు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లను నియమించి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రవేశ పరీక్ష నియమ నిబంధనలను తెలియజేశారు. ఇన్విజిలేటర్లను కూడా నియమించారు. ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించనున్నారు. ఓఎంఆర్ పద్ధతిపై ప్రవేశ పరీక్ష జరగనుంది. గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించారు. పకడ్బందీగా పరీక్షల నిర వ్యహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు



**. 9 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి: జి. అన్నపూర్ణ, సూర్యాపేట డీసీవో**

6, 7, 8 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు 9 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూర్యాపేట డీసీవో జి. అన్నపూర్ణ తెలిపారు. 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిగావించామన్నారు. సూరా ్యపేట జిల్లాలోని 12 కేంద్రాల్లో 6, 7, 8 తరగతులకు సంబంధించి పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇన్విజిలేటర్లు కూడా 8:30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

# అంధత్వ రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

చిట్యాల రూరల్, మే 9 ప్రభాతవార్త



అంధత్వ రహిత గ్రామాలే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చిట్యాల పిహెచ్‌సి వైద్యాధికారి గట్టు కిరణ్‌కుమార్‌తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలను దూరం చేసేందుకే గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శిబిరాల్లో నేత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ల నరేష్‌యాదవ్, పాలకవర్గ సభ్యులు నర్రా రాములమ్మ, మునుగోటి భాగ్యలక్ష్మి, పల్లపు భీమయ్య, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఆర్‌తో నిండు ప్రాణాలు కాపాడుకుందాం

చింతపల్లి,9మే, ప్రభాతవార్త:

ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ ద్వారా రక్షించవచ్చుని , ఆదిశగా ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడివో మీటింగ్ హాల్‌లో ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ టెక్నిక్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ జీవనశైలి,ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా ఆకస్మికంగా కార్డియాక్ అరెస్టులు పెరిగాయని,గుండెపోటుకు గురైనవారికి వెంటనే సిపిఆర్ చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్నవయసువారికి కూడా గుండెపోటు వస్తుందని , గుండెపోటుకు గురైనవారు వైద్యునికొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు.మన చుట్టు ఉన్నవారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇస్తూ ,వాహనం వచ్చే 10నిముషాలవరకు సిపిఆర్ చేస్తూ ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్ని, కుటుంబాన్ని కాపాడగలిగినవారమవుతామని అన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ,సిపిఆర్‌పై అవగాహన ఉండటం ద్వారా మానవతా దృక్పదంతో సకాలంలో స్పందించి సిపిఆర్ నిర్వహించి విలువైన ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ఆదిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , వారు



తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజు, ఎంఆర్‌వో విశాలాక్షి, ఎంపివో ,పంచాయితిరాజ్, రెవెన్యూ శాఖల సిబ్బంది శిక్షణ పొందారు.